నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 27, మే 2023 | 16 పేజీలు

శిథిలావస్థలో యాదగిరిగుట్ట పాత మున్సిపల్ భవనం

- కొత్త భవనం మంజూరైనప్పటికి నిర్మాణానికి జాప్యం
- తాత్కాలికంగా పక్కనే ఉన్న లాడ్జీ లోకి మున్సిపల్ ఆఫీస్ ..
- మున్సిపల్ కార్యాలయంలో అడ్డుగోడ కట్టిన లాడ్జీ నిర్వాహకులు

లోపల...

కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శం

- అభివృద్ధి అనే ఆయుధంతో ప్రతిపక్షాలకు సమాధానం చెబుదాం
- అకలిచావులు అత్మహత్యల్లేని తెలంగాణ..
- అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా హ్యాట్రిక్ సాదిద్దాం
- మిర్యాలగూడ ఆత్మీయ సమ్మేళనంలో పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం..
- పలు అభివృద్ధి సంక్షేమ పనులకు శంకుస్థాపన
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు

16 లో..

మిర్యాలగూడ క్రైం, మే 26 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పలు పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని,అ పథకాల అమల్లో రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందని రాష్ట్ర వైద్యరోగ్యశాఖమంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ నియోజకవర్గంలో విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌తో కలిసి ప్రాంతీయ అసుపత్రిలో రూ.14 కోట్ల వ్యయంతో 200పడకల భవన నిర్మాణంతో పాటు పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మకాలనీలో

పనులు ఫుల్.... సొకర్యాలు నిల్

- ఉపాధి కూలీలకు తప్పని వెతలు
- సాఫ్ట్‌వేర్ మార్పుతో అలవెన్సులు నిలిపివేత
- పనిదినాలు, వేతనాల పెంపుకు డిమాండ్

నడిగూడెం, ప్రభాతవార్త : వేసవిలో కూలీలకు పనులు కల్పించేందుకు గాను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 2005లో అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కూలీలకు జాబ్‌కార్డులు అందజేసి పనులు కల్పిస్తున్నారు. సంవత్సరంలో 100 రోజులు పనులు కల్పించాలనేది ఈ పథక ఉద్దేశ్యం. చేసిన పనికి యూనిట్ ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నారు. గ్రామాల్లో పనులు దొరకక పట్టణాలు, నగరాలకు కూలీలు వలస పోతున్నారు. వలసల నివారణకు గాను పథకాన్ని ప్రవేశపెట్టి సంవత్సరంలో 100 రోజులు పని కల్పిస్తూ యూనిట్ ప్రకారం చెల్లించే వేతనాలు సరిపోవడం లేదని ఒక వైపు కూలీలు, మరో వైపు

2లో...

పోడు భూముల సమస్యలు పరిష్కరిస్తాం

- పులిచింతల ముంపు బాధితులను ఆదుకుంటాం : మంత్రి హరీష్‌రావు
- రానున్న ఎన్నికలలో ఉమ్మడి నల్లగొండలో 12 స్థానాలలో బిఆర్ఎస్‌పార్టీదే విజయం విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి

మరంపల్లి మే 26 ప్రభాతవార్త : హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఎన్నో సంవత్సరాలుగా గిరిజనులు, దళితులు ఎదుర్కొంటున్న పోడు భూములసమస్యను ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకుపోయి మంత్రి జగదీష్‌రెడ్డి తాను త్వరలోనే సమీక్ష జరిపి పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆర్ధిక, వైద్యఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో

2 లో..

కామధేనువులు కబేళాలకేనా..

అక్రమంగా కబేళాలకు గోవులు ... గోరక్షణ చట్టం గోదారికేనా ...

చర్యలలేవి పోలీస్ సార్లూ.

2లో...

చింతపల్లి,26మే,ప్రభాతవార్త: హిందువులకు ఎంతో పవిత్రమైన జంతువు గోవు.హిందువులు గోవులను దైవంతో సమానంగా పూజిస్తారు.అలాంటి గోవులకు కొందరు అక్రమార్కులు కబేళాలకు తరలిస్తూ పట్టుబడిన వాహనాలను పోలీస్ స్టేషన్‌లకు తరలించి కేసులు నమోదు చేయిస్తున్నా, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టకుండా ఇట్టి విషయంపై పోలీసు అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతోందని బజరంగ్‌దళ్,విశ్వహిందూ పరిషత్ నాయకులు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాలను నుండి నాగార్జునసాగర్-హైద్రాబాద్ హైవేపై భారీ వాహనాలలో

పనులు ఫుల్

మొదటి పేజీ తరువాయి

వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆందోళన చేస్తున్నారు. సంవత్సరంలో 200 రోజులు పనిదినాలు కల్పించాలని, రోజుకు రూ. 600 వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు స్పందించడం లేదు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆరోపిస్తున్నారు. అయినప్పటికీ గ్రామాల్లో ఉపాధి పనులు గత రెండు మాసాలుగా ముమ్మరంగా సాగుతున్నాయి. కూలీలకు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సౌకర్యాల కల్పనలో అధికారులు చేతులెత్తేశారు. ప్రభుత్వం ఇచ్చే అలవెన్స్‌లు నిలిపివేస్తే తామేమి చేస్తామని వారు బహిరంగంగానే పేర్కొంటున్నారు. 2022, ఫిబ్రవరిలో సాఫ్ట్‌వేర్ మార్చారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కొత్త సాఫ్ట్‌వేర్‌ను ప్రవేశపెట్టడంతో వచ్చే అలవెన్స్‌లన్నీ నిలిచిపోయాయని అధికారులు అంటున్నారు. నేషనల్

ఇన్ఫర్మేటిక్ సెంటర్(ఎన్ఐసి) సాఫ్ట్‌వేర్‌ను 2022, ఫిబ్రవరిలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీంతో సమ్మర్ అలవెన్స్‌లన్నీ నిలిచిపోయినట్లు ఈజీఎస్ సిబ్బంది అంటున్నారు. మంచినీటికి, పాఠలు, గడ్డపారలు, తట్టలు గతంలో అలవెన్స్‌లో భాగంగా ఇచ్చేవారు. కొత్త సాఫ్ట్‌వేర్ వచ్చిన తరువాత పరిస్థితులు అందుకు భిన్నంగా మారాయి. కూలీలే మంచి నీళ్ల బాటిల్స్‌ను తెచ్చుకుంటున్నారు. పనులు చేసేందుకు పారలు, గడ్డపారలు, తట్టలు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయంలో అధికారులు కూడా ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. అధికారులు ఉపాధి పనుల పరిశీలనకు వెళ్లినప్పుడు కూలీలతో ఎండలో నిలబడి మాట్లాడి వస్తున్నారు. పనుల వద్ద టెంట్లు, మంచినీటి సౌకర్యాలు కల్పించకపోవడంతో కూలీలు ఉదయాన్నే పనులకు వెళ్లి ఎండ తీవ్రతరం కాకముందే పనులు ముగించుకుని ఇంటి ముఖం పడుతున్నారు. గ్రామాల్లో పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. సూర్యాపేట జిల్లాలోని 23 మండలాల్లో 475 గ్రామాల్లో, నల్లగొండ జిల్లా 31 మండలాల్లోని 845 గ్రామపంచాయితీల్లో, యాదాద్రి భువనగిరి జిల్లాలోని 17 మండలాల్లో 421 గ్రామపంచాయితీల్లో పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. యూనిట్ ప్రకారం పనులను లెక్కిస్తుండడంతో రోజుకు రూ. 100కు మించి వేతనాలు రావడం లేదని కూలీలు వాపోతున్నారు. గతంలో 25 శాతం నుండి 30 శాతం అలవెన్స్‌లు ఇవ్వడంతో రోజుకు రూ. 100 నుండి 150 వరకు అలవెన్స్‌లతో కలుపుకుని వేతనం వచ్చేదని పలువురు కూలీలు అంటున్నారు. అలవెన్స్‌లు కూడా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ అయ్యేవని ఈజీఎస్ సిబ్బంది పేర్కొంటున్నారు. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ మార్చడంతో అలవెన్స్‌ల మాట మర్చిపోవడమేనని స్పష్టం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అన్ని గ్రామాల్లో పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. జూన్ 9న మృగశిర కార్తె ప్రవేశించనుంది. వర్షాలు కురుస్తే ఉపాధి పనులు అంతగా జరగవు. ఈ నెల 25న రోహిణి కార్తె ప్రవేశించింది. మరో 15 రోజుల పాటు పనులు వేగవంతంగా జరగనున్నాయి. ఈ క్రమంలో ఎండలను తట్టుకునేందుకు సౌకర్యాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని కూలీలు కోరుతున్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను మాత్రమే పంపిణీ చేస్తున్నారు. మిగిలిన సౌకర్యాలన్నీ పక్కకు పెట్టారు. నిత్యం కూలీలు చెరువుల్లో పూడిక, రహదారులకు ఇరువైపులా కంపచెట్ల తొలగింపు, చెరువు కట్టలపై కంప చెట్లు లేకుండా చేయడం, కాలువల్లో పూడిక తీయడం తదితర పనులు చేస్తున్నారు. అర్హులందరికీ జాబ్‌కార్డులు ఇచ్చి పనులకు రప్పిస్తున్నారు. కూలీలు చేసిన పనులు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. వేతనాలు రావడానికి మాత్రం వారం నుండి పది రోజుల సమయం పడుతుందని పలువురు కూలీలు పేర్కొంటున్నారు. గ్రామాల్లో వ్యవసాయ పనులకు యంత్రాలను విపరీతంగా వినియోగిస్తుండడంతో కూలీలు ఉపాధి కోల్పోతున్నారు. ఈ క్రమంలో ఉపాధి పని దినాలు, వేతనాలు పెంచి ఆర్థిక ఇబ్బందుల నుండి గట్టెక్కించాలని కూలీలు కోరుతున్నారు. పనుల వద్ద సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలంటున్నారు.

కామధేనువులు కబేళాలకేనా..

మొదటి పేజీ తరువాయి

హైద్రాబాద్‌కు గోవులను కబేళాలకు తరలిస్తూ "గోరక్షణ" చట్టాలను తుంగలో తొక్కుతున్నా, పోలీస్ అధికారులు పూర్తి స్థాయిలో వాహనాల తనిఖీలో విఫలం ఆయ్యారని ఆవేధన వ్యక్తం చేశారు. కొండమల్లేపల్లి నుండి కొద్దిరోజుల క్రితం హైద్రాబాద్‌కుఅక్రమంగా ఆవులను ఒకదానిపై ఒకటివేసి హింసిస్తూ కాబేళాలకు తరలిస్తున్నవాహనాలను చింతపల్లి మండల బజరంగ్‌దళ్,విశ్వహిందూ పరిషత్ నాయకులు పట్టుకుని పోలీస్ స్టేషన్‌లను తరలించి ,ఫిర్యాదు చేశారు.ఇప్పటివరకు వారు పదుల సంఖ్యలో వాహనాలను పట్టుకుని పోలీస్ స్టేషన్‌లను తరలించి,ఫిర్యాదు చేసినప్పటికీ అక్రమంగా గోవులను తరలిస్తున్నవారిపై కేసులు నమోదు చేసి పూర్తి స్థాయిలో విచారణలు చేపట్టడంలో, నిఘా పెట్టడం అక్రమ తరలింపు నివారించడం, తగిన చర్యలు తీసుకోవడంలో పోలీస్ అధికారులు విఫలం అయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కొంతమంది ప్రజాప్రతినిధులు అక్రమార్కులతో చేతులు కలిపి, పట్టుకున్నఆవుల యజమానులతో కుమ్మక్కై వారికి సహకరిస్తున్నారని ,వారిచ్చే ముడుపులకు ఆశపడి పోలీస్ అధికారుల త్వరితగతిన స్టేషన్ బెయిల్ మంజూరు,వాహనాల రిలీజ్‌కు కోర్టులో సబ్మిట్ చేస్తున్నారని ఆరోపిం చారు. గోరక్షణ చట్టాలను తుంగలో తొక్కుతూ కొందరు పోలీస్ అధికారులు అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారని బజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ నాయకులు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా పోలీస్ అధికారులు స్పందించి గోరక్షణ చట్టాలను కాపాడాలని , అక్రమంగా కబేళాలకు తరలిస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బజరంగ్‌దళ్ మండల కన్వీనర్ సోమరాజు ప్రదీప్:

"గోరక్షణ" చట్టాలను తుంగలో తొక్కుతూ కొందరు పోలీస్ అధికారులు కాబేళాలకు తరలిస్తున్న గోవుల యజమానులపై ఎటు వంటి చర్యలు తీసుకోవడంలేదు.పూర్తి స్థాయి లో దర్యాప్తు జరిపి గోవధకు పాల్పడుతన్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి. కొండమల్లేపల్లి నుండి అక్రమం గా ఆవులను వాహనాలలోఒకదానిపై ఒకట ివేసి హింసిస్తూ తరలిస్తున్నారు. జిల్లా పోలీస్ అధికారులు స్పందించి గోరక్షణ చట్టాలను కాపాడాలి..

విశ్వహిందూ పరిషత్ కన్వీనర్ గంట జగదీష్:

గోవులను కొందరు అక్రమార్కులు కబేళాల కు తరలిస్తు పట్టుబడిన వాహనాలను పోలీస్ స్టేషన్‌లను తరలించి కేసులు నమోదు చేయిస్తున్నా పూర్తి స్థాయిలో విచారణలు చేప ట్టడం లేదు.గోరక్షణకు అధికారులు సహ కరించా లి.ఈ అక్రమగోవుల రవాణాకు అడ్డు కట్టవే యాలని జిల్లా పోలీస్ అధికారులను కోరుతున్నాము.

పోడు భూముల సమస్యలు పరిష్కరిస్తాం

మొదటి పేజీ తరువాయి

పాల్గొనా న్నారు. మఠంపల్లి మండలకేంద్రంలోని లక్ష్మినర్సింహాఫంక్షన్‌హాల్‌లో బిఆర్ఎస్ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొ న్నారు. అంతకుముందు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయాన్ని మ ంత్రి జగదీష్‌రెడ్డితో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పాలకవర్గంవారు ఆలయ మరా ్యదలతో, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మండలకేంద్రంలోని ప్రధాన రహదారి కూడలిలో ఏర్పాటు చేసిన తెలంగాణ మలిదశ ఉద్యమ అమరు డు కాసోజు శ్రీకాంత్‌చారి విగ్రహాన్ని, తెలుగుతల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం డా.బిఆర్.అంబేద్కర్ వి గ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ప్రధాన కూడలి నుండి సభావేదిక స్థలం వరకు భారీ ర్యాలీతో ఊ రేగింపుగా కోలాట భజనలతో మంత్రులకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆ త్మీయ సమ్మేళనంలో మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ 2001నుండి 2014 వరకు తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు సహచర మ ంత్రి జగదీష్‌రెడ్డితో కలిసి ఎన్నో ఉద్యమాలు చేశామని, నిద్రలేని రాత్రులు గడిపామని అలా సాధించుకున్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణను దేశంలోనే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దారన్నారు. జూన్ 2 ను ండి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని ముఖ్యమంత్రి సన్నాహాలు చేస్తుంటే కాంగ్రెస్ నాయకులు ఫెయిల్యూర్ తెలంగాణ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించడం సిగ్గుచేటన్నారు. కాం గ్రెస్ నాయకులు 4కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను, మనోభావాలను మాట్లాడటం దురా ర్గమనా న్నారు. రాష్ట్రం ఏర్ప డిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన కెసిఆర్ ఎక్కడ ఫెయిల్ అయ్యారో చెప్పాలని కాంగ్రెస్ నాయకులు ఆయన సవాల్ విసిరారు. దేశంలో 3శాతం జనాబా ఉన్న తెలంగాణరాష్ట్రం 30శాతం అవార్డులనుకేంద్ర ప్రభుత్వం నుండి అందుకోవడం కెసిఆర్ ఘనత అన్నారు. రానున్న ఎన్నికల లో అభివృద్ధి అనే వెపన్ ద్వారా ప్రజలలోకి వెళ్లి బిఆర్ఎస్‌పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి మళ్లీ అధికారంలోకి తీసుకు వచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత లక్ష 50వేల ఉద్యోగాలు ఇప్ప టి వరకు ఇవ్వడం జరిగిందని, మరో 80వేల ఉద్యోగాలకు రిక్రూట్‌మెంట్ జరుగుతుందని, కానీ కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వంకర మాటలు మాట్లాడుతూ ఉద్యోగ నియామకాలు జరగలేదనడం విడ్డూరంగా ఉందన్నా రు. సకల జనుల సమ్మె సందర్భంగా ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని పిలుపునిస్తే బిజెపి నాయకులు, ప్రస్తుత కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెన్నుచూపి పారిపోయాడని, అటువంటి బిజెపి నాయకులు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుపుకుంటామని చెప్పడం సిగ్గుచేటన్నారు. నీతిఆయోగ్ తెలంగాణ రాష్ట్రానికి రూ.24వేల కోట్లు ఇవ్వాలని చెపితే 24పైసలు కూడా ఇవ్వనందుకా, బయ్యారం ఉక్కు ఫ్యాక్ట రీని ఏర్పాటు చేయనందుకా, గిరిజన యూనివర్సిటీని ఇవ్వనందుకా బిజెపి నాయకులు ఉత్సవాలు చేసేదన్నారు.మఠంపల్లి మండలంలోని కామంచికుంటతండాలో మెడికల్ సబ్‌సెంటర్, మఠంపల్లిలో ఐటిఐ కాలేజి ఏర్పాటు, పులిచింతల ప్రాజెక్ట్‌లో పరిహారం అందని బాధితులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 సీట్లు బిఆర్ఎస్ పార్టీ గెలిచి తీరుతుంది.

- జగదీష్‌రెడ్డి

ఉమ్మడి నల్లగొండ జిల్లా కా ంగ్రెస్‌పార్టీ కంచుకోట అని చెప్పే కాంగ్రెస్ నాయకులకు దిమ్మ తిరిగేలా ఉమ్మడి నల్గొ ండ జిల్లాలో 12 సీట్లకు 12 సీట్లు బిఆర్ఎస్‌పార్టీ గెలిచి తీరుతుందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగ

దీష్‌రెడ్డి అన్నారు. ఒకప్పుడు మఠంపల్లి, మేళ్లచెరువు మండలాల్లో పత్తి, మిరి ్చ పంటలుసాగు చేసే రైతులు నీరులేక జనరేటర్ల సహాయంతో నీళ్లుపారించే వారని నేడు ఆ పరిస్థితి లేదని పంటలకు పుష్కలంగా సాగర్ నీరు అందించేందుకు కెసిఆర్ గతంలో లోలెవల్ కెనాల్‌ను పూర్తి చేసి ఎడమకాలువ పరిధిలోని అన్ని గ్రామాలకు నాగార్జునసాగర్ నీళ్ల ద్వారా పంటలు సన ్యశ్యామలం అవుతున్నాయన్నారు. బిఆర్ఎస్ పార్టీ పార్టీలకతీతంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, మరో 5నెలలు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకితీసుకుపోయి బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.

- వేల కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి .. ఎమ్మెల్యే సైదిరెడ్డి ..

గత 30 సంవత్సరాలలో జరగని అభివృద్ధి తాను అధికారంలోకి వచ్చిన మూడున్నర సంవత్సరాలలోనే జరిగింద ని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. నియోజకవర్గంలో వేల కోట్లతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. అన్ని గ్రామపంచాయితీలలో సిసిరోడ్లు, అన్ని గ్రామాలకు వెళ్లే విధంగా రహదారులు, మఠంపల్లి నుండి జాన్‌పహాడ్ వరకు రహదారి ఏర్పాటు, రేవూరు నుండి దొండపాడువరకు వేలకోట్లతో రహదారులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. హుజూర్‌నగర్‌లో రూ.1 కోటి 20 లక్షలతో డయాలసిస్ సెంటర్, పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. మండలంలోని కామంచికుంటతండా సబ్‌హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలని, మండలకేంద్రంలో ఐటిఐ కాలేజి ఏర్పాటు చేయాలని, పులిచింతల ముంపు బాధితులకు నష్టపరిహారం అందించాలని మంత్రి హరీష్‌రావును కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్య క్రమాలలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, మిర్యాలగూడ, నకిరెకల్, కోదాడ ఎమ్మెల్యేలు నలమోతు భాస్కర్‌రావు, చిరుమర్తి లింగయ్య, బొల్లం మల్లయ్యయాదవ్, కాసోజు శంకరమ్మ, దొంతగాని శ్రీనివాస్, కడియం వెంకటరెడ్డి, జడ్‌పిటిసి జగన్‌నాయక్, ఎంపిపి ముడావత్ పార్వతికొండానాయక్, మఠంపల్లి సర్పంచ్ మనే ్ణం శ్రీనివారెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండా బ్రహ్మారెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, వివిధ గ్రామాల సర ్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల పితామహుడు కెసిఆర్

మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి

పేదింటి ఆడబిడ్డలకు కొండంత అండ

కోదాడ రూరల్, మే 26 ప్రభాతవార్త

మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం అనంతగిరి, కోదాడ మండలం, కోదాడ పట్టణానికి చెందిన 312 మంది లబ్దిదారులకు రూ. 3,12,36,192 విలువ గల కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను అర్హులైన లబ్దిదారులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సంక్షేమ పథకాల పితా మహుడు అని ఆయన కొనియాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసానిస్తున్నాయన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం కెసిఆర్ ముఖ్య లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా నిలిచారన్నారు. పేదల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని, దీనిలో భాగంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయన్నారు. సంక్షేమ పథకాలతో రాష్ట్ర వ్యాప్తంగా వేల కుటుంబాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు అమలులోకి వచ్చిన తరువాత బాల్యవివాహాల సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వివిధ కారణాల చేత ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన 72 మంది లబ్దిదారులకు రూ.16,07,000 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. సీఎం కెసిఆర్ ఆపద్భాందవుడు అన్నారు. అనంతరం లబ్దిదారులందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు చింతా కవిత రాధారెడ్డి, చుండూరు వెంకటేశ్వర్లు, జడ్పీటీసి మందలపు శేషు కృష్ణకుమారి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపును పారదర్శకంగా జరపాలి

కోదాడ రూరల్, మే 26 ప్రభాతవార్త

సూర్యాపేట జిల్లా మోతె మండలం అప్పన్నగూడెంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అర్హులకు పారదర్శకంగా కేటాయించాలని మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అప్పన్నగూడెంలో 40 బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించిన ప్రభుత్వం ఇంకా లబ్దిదారులకు కేటాయించలేదని ఆమె తెలిపారు. ఈ నెల 24వ తేదీ రాత్రి అధికార పార్టీకి చెందిన గ్రామ సర్పంచ్, ఎంపిటిసిలు 40 మంది నుండి రూ. 10 వేల చొప్పున వసూలు చేసి ఇళ్లను ఆక్రమించుకోవాలని సూచించారని ఆమె తెలిపారు. ఈ 40 మందిలో చాలా వరకు అనర్హులు ఉన్నారని, సర్పంచ్, ఎంపిటిసిలు తమ బంధువులకు ఇచ్చారని ఆమె ఆరోపించారు. ఇదే విషయంపై గ్రామంలో ఇళ్లు రాని వారు ఎంపిటిసిని ప్రశ్నించగా అతడు మహిళలపై దాడి చేశారని తెలిపారు. దాడికి గురైన వారు ఈ విషయాలన్నీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆయన చర్యలు తీసుకోకుండా కలెక్టర్‌ను కలవాలని సూచించారని ఈ విషయంలో భాదితులపై దాడి జరిగినా ఎమ్మెల్యే స్పందించకపోవడం దారుణమన్నారు. భాదితులపై దాడి చేసిన వారిపై పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపును పారదర్శకంగా జరపాలని ఆమె డిమాండ్ చేశారు. లేని పక్షంలో భాదితులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

అందని మిషన్ భగీరథ నీరు

ట్యాంకర్‌తో నీటి సరఫరా

నడిగూడెం, మే 26 ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ నీరు పలు గ్రామాలకు అందని పరిస్థితి నెలకొంది. నిర్వహణ లోపం కారణంగా భగీరథ నీటిపై ఆధారపడిన ప్రజలు వేసవిలో ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదు. మండలంలోని కరివిరాల గ్రామంలో 50 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి పంపిణీ చేశారు. మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామపంచాయితీ ట్యాంకర్ ద్వారా నిత్యం నీటి సరఫరా చేస్తున్నారు. మిషన్ భగీరథ ట్యాంకు ఉన్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోతుందని పలువురు అంటున్నారు. నిత్యం ట్యాంకర్‌తో నీటిని సరఫరా చేయడం ఇబ్బందిగా మారింది. నీళ్లు పట్టుకుని ఇళ్లల్లోని గాబులు, డ్రమ్ముల్లో ఉంచగా ఎండ వేడిమికి వేడెక్కుతున్నాయని ఫలితంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అంటున్నారు. మిషన్ భగీరథ ట్యాంకర్ ద్వారా నీరు సరఫరా చేస్తే ఇబ్బందులు తొలగనున్నాయి. గతంలో అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ప్రజలు వాపోతున్నారు. ఎండలు మండుతున్న నేపథ్యంలో భగీరథ నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రహదారికి అడ్డుగా చెట్లు - రాకపోకలకు ఇక్కట్లు

నడిగూడెం, మే 26 ప్రభాతవార్త

ఈదురుగాలులకు రహదారుల పక్కన పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి. అధికారులు వాటిని తొలగించడంలో జాప్యం చేస్తుండడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. మండలంలోని కరివిరాల గ్రామానికి వెళ్లే రహదారిపై రెండు చోట్ల చోట్లు విరిగిపడ్డాయి. నేటికీ వాటిని తొలగించకపోవడంతో రాత్రి వేళల్లో ప్రయాణం ఇబ్బందిగా మారింది. దగ్గరకు వచ్చేంత వరకు కనిపించకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం లేకపోలేదు. అధికారులు విరిగిపడ్డ చెట్ల విషయమై చూడకపోవడంతో సమస్య పరిష్కారం కావడం లేదు. తెలియపర్చినప్పటికీ స్పందించడం లేదని పలువురు పేర్కొంటున్నారు. మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి వెళ్లే రహదారి పక్కన చెట్టు విరిగిపడిన దృశ్యం కనిపిస్తుంది. రద్దీగా ఉండే రహదారుల పక్కన విరిగిపడ్డ చెట్లు ప్రమాదకరంగా ఉన్నందున అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు.

వెండి కడియం బహుకరణ

నడిగూడెం, మే 26 ప్రభాతవార్త

స్థానిక శ్రీ షిర్డిసాయిబాబా మందిరానికి దాతలు ముందుకు వచ్చి వెండి కడియాన్ని బహుకరించారు. మండలంలోని వేణుగోపాలపురం గ్రామానికి చెందిన కొలిపాక రామకృష్ణ మహాలక్ష్మి దంపతులు శ్రీ షిర్డి సాయిబాబాకు వెండి కడియం విరాళంగా ఇచ్చినట్లు ట్రస్టు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మండవ వెంకటేశ్వరరావు, అనంతుల కృష్ణయ్య, ఆలయ అర్చకులు రాజశేఖరశర్మ తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. దాతను అభినందించారు.

ఆసరా పెన్షన్ల పంపిణీ

నడిగూడెం, మే 26 ప్రభాతవార్త

మండలంలోని వల్లాపురం గ్రామంలో 12 మంది మహిళలకు శుక్రవారం సర్పంచ్ వట్టికూటి చంద్రయ్య ఆసరా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం భర్త పెన్షన్ పొందుతూ మరణిస్తే భార్యకు పెన్షన్ మంజూరు చేసేలా వెసులుబాటు కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రమీల, నాయకులు ఈదయ్య, సయ్యద్ హుస్సేన్, నజీర్, పంచాయితీ కార్యదర్శి చిత్తలూరి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

మునగాల, మే 26 ప్రభాతవార్త

మండల కేంద్రమైన మునగాల గ్రామపంచాయితీ కార్యాలయంలో ప్రభుత్వ, కార్మిక శాఖ ఆధ్వర్యంలో లేబర్ కార్డు ఉన్నటువంటి వారికి శుక్రవారం 50 రకాల ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేపట్టారు. ఇందులో భాగంగా ముందుగానే పలువురు లేబర్ కార్డు ఉన్న వారు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామపంచాయితీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అనారోగ్యంతో పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్ మృతి

అనంతగిరి, మే 26 ప్రభాతవార్త

అనంతగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్‌గా పనిచేస్తున్న సీతామహాలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతి పట్ల మండల విద్యాశాఖ అధికారి ఎండి సలీం షరీఫ్, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు సంతాపం తెలిపారు. ఆమె మృతి బాధాకరమన్నారు. మృతురాలు సీతామహాలక్ష్మి భర్త చారుగండ్ల రాజశేఖర్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు.

హైకోర్టు స్టేటస్ కో

అనంతగిరి, మే 26 ప్రభాతవార్త

తెల్లబెల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ పాలకవర్గాన్ని ఈ నెల 8న రద్దు చేస్తూ డీసీవో ఉత్తర్వులు జారీ చేసిన విషయం అందరికీ తెలిసిందే. పాలకవర్గాన్ని రద్దు చేస్తూ చైర్మన్, డైరెక్టర్లకు నోటీసులు డీసీవో నుండి అందిన వెంటనే పాలకవర్గం హైకోర్టును ఆశ్రయించినట్లు చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు తెలిపారు. హైకోర్టు ఈ నెల 25న రెండు వారాల పాటు స్టేటస్ కో ఆర్డర్‌ను జారీ చేసినట్లు చైర్మన్ తెలిపారు.

అఖిలపక్ష బంద్ విజయవంతం

తిరుమలగిరి 26 ప్రభాతవార్త

ప్రతిపక్ష ప్రజాసంఘ, ఎమ్మార్పీఎస్ నాయకులపై ఎమ్మేల్యే గాదరి కిషోర్ కుమార్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శాంతియుతంగా నిరసన ర్యాలీ చేస్తున్న అఖిలపక్ష నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం తిరుమలగిరి పట్టణ బంద్ విజయవంతమైందని అఖిలపక్ష నాయకులు తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా షాపులు బంద్ చేశారు. నిరసన వ్యక్తం చేయడానికి రోడ్ల మీదకు వచ్చిన అఖిలపక్ష నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వై.నరేష్, పేరాల వీరేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు కందుకూరి సోమన్న, శ్రీనులను, బిజెపి నాయకులను అరెస్టు చేసి నాగారం, అర్వపల్లి, సూర్యాపేట, ఆత్మకూరు పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. బంద్‌కు స్వచ్ఛందంగా సంపూర్ణ మద్దతు తెలిపిన వ్యాపార వర్గాలకు పట్టణ ప్రజలకు అఖిలపక్ష కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రాగి జావా పంపిణీ

తిరుమలగిరి 26 ప్రభాతవార్త

తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన సంకేపల్లి మహేందర్‌రెడ్డి-వసుధ 34వ వివాహ మహోత్సవం సందర్భంగా రోహిణి కార్తె మాసం మండు టెండలో వేసవి తాపానికి గురవుతున్న వృద్ధులకు, ప్రయాణికులకు, స్థానిక ప్రజానీకానికి దాహార్తి తీర్చడానికి దాత మహేందర్‌రెడ్డి అందించిన రాగి జావా, చల్లని మంచినీళ్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రన్‌గౌడ్, కార్యదర్శి అయిత శ్రీనివాస్, కోశాధికారి డాక్టర్ సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అఖిలపక్ష నాయకుల అరెస్టు

నాగారం 26 ప్రభాతవార్త

తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి మండలంలో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపునివ్వగా బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా పలువురు నాయకులను అరెస్టు చేసి నాగారం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి దీనదయాళ్, బిజెపి తిరుమలగిరి టౌన్ ప్రెసిడెంట్ వార్డు కౌన్సిలర్ చిర్రబోయిన హనుమంతు, బిజెపి టౌన్ వైస్ ప్రెసిడెంట్ మూల వెంకట్‌రెడ్డి, బిజెపి గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్‌నాయక్, తీపిరెడ్డి సోమిరెడ్డి తదితరులు ఉన్నారు.

మంత్రి తన్నీరు హరీస్‌రావుకు ఆరోగ్యశ్రీ సిబ్బంది వినతి

వేములపల్లి, మే 26 ప్రభాతవార్త

గత 15ఏళ్లుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధులు నిర్వహించిన ఆరోగ్యమిత్రలను తిరిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే ఉంచాలని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖామంత్రి తన్నీరు హరీష్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఆరోగ్యమిత్రలకు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లుగా కేడర్ కల్పించాలని కనీస వేతనం రూ.28వేలు అందించడంతోపాటు టిఏ, డిఏ సౌకర్యం కల్పించాలని వినతిపత్రంలోకోరారు. కార్యక్రమంలో పేరెల్లి శేఖర్, ఇందిరారాణి, బషీర్, సుజాత సుధాకర్ సాలయ్య జుబేదా సునీత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మేల్యే చేసే ఆరాచకాలను ప్రశ్నిస్తూనే ఉంటా
: వైఎస్సార్ టిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న

తుంగతుర్తి 26 ప్రభాతవార్త

తుంగతుర్తి ఎమ్మేల్యే గాదరి కిషోర్‌కుమార్ నియోజకవర్గంలో చేసే ఆరాచకాలను ఎప్పటి కప్పుడు ప్రశ్నిస్తూ ఉంటానని వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అరెస్టు కాబడిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలను పరామర్శించి మాట్లాడారు. ఎమ్మేల్యే గాదరి కిషోర్‌కుమార్ అఖిలపక్ష నాయకులపై చేసిన అనుచిత వ్యాఖ్యలతో పాటు అడ్వకేట్ యుగేందర్‌పై దాడిని నిరసిస్తూ తిరుమలగిరిలో చేపట్టిన బంద్ ప్రజల నుండి వర్తక సంఘాల నుండి స్పందన వచ్చిందని అన్నారు. దళిత బంద్‌లో జరిగిన అవినీతిని ప్రశ్నించినందుకు ఎమ్మేల్యే పరుష పదజాలం వాడారని అన్నారు. అఖిలపక్షం నిర్వహించిన బంద్‌లో పాల్గొన్న నాయకులను బేషరతుగా విడుదల చేయాలన్నారు. అఖిలపక్ష నాయకులను ముందుస్తుగా ఉదయం 6 గంటలకు అరెస్టు చేసి సాయంత్రం వరకు కూడా విడుదల చేయక

పోవడం శోచనీయమన్నారు. నియోజకవర్గంలో స్థానిక ఎమ్మేల్యే ప్రోత్సాహంతో హత్యలు, ఆరాచకాలు, ఇసుక మాఫీయాను పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. మండల కేంద్రంలో రైతు హత్య కావించబడితే ఇప్పటి వరకు నేరస్తులను అరెస్టు చేయకపోవడం విడ్డూరమన్నారు. దొంగల పట్ల నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన పోలీసులు వారిని వదిలి ఉద్యమకారులను అరెస్టు చేయడం ఎంత వరకు సబబు అని అన్నారు. నియోజకవర్గంలో పోలీస్ వ్యవస్థ మొత్తం అధికార పార్టీ కను సన్నలలో పనిచేస్తుందని ఆరోపించారు. మాదిగ జాతిని కించపరిచే విధంగా మాట్లాడిన ఎమ్మేల్యే కిషోర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై మాదిగ జాతి, యువత ఆలోచించాలన్నారు. దళిత బంధు పథకంలో జరిగిన అన్యాయాన్ని అవినీతిని ప్రశ్నిస్తే దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. ఎన్ని కల్లో గెలుపోటములు సహజమని ప్రజల కోసం తాను ఎప్పుడు ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తూనే ఉంటానని అన్నారు. పదవుల కోసం తాను ఎప్పుడు ప్రయత్నం చేయలేదని తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై తన పాటల రూపంలో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్ టిపి మండల అధ్యక్షులు చింతకుంట్ల పరమేష్, నాయకులు మందుల రాము, ఏపూరి యాకన్న, దున్నపోతుల చంద్రశేఖర్, మందుల రుషి, దిలీప్‌నాయుడు, మహేష్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

అఖిలపక్షం నాయకుల ముందస్తు అరెస్టు

తుంగతుర్తి 26 ప్రభాతవార్త

తుంగతుర్తి ఎమ్మేల్యే కిషోర్‌కుమార్ దళిత నాయకులపై చేసిన అనుచిత వ్యాఖ్యలు, అఖిలపక్ష నాయకుడిపై చేసిన భౌతిక దాడికి నిరసనగా శుక్రవారం తిరుమలగిరిలో అఖిలపక్షం నాయకులు తలపెట్టిన పట్టణ బంద్‌కు పోలీసులు అనుమతి నిరాకరించి బంద్‌లో పాల్గొనడానికి వెళ్తున్న అఖిలపక్షం నాయకులను ముందస్తు అరెస్టు చేసి తుంగతుర్తి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పాల్వాయి పరశురాం, బిజెపి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా మాట్లాడుతూ అఖిలపక్షం తలపెట్టిన తిరుమలగిరి బంద్‌లో భాగంగా వెళ్తున్న అఖిలపక్ష నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని అన్నారు. ప్రజా స్వామ్యాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం అపహాస్యం చేస్తుందని విమర్శించారు. ప్రజలు, నాయకులపై దాడులు చేయిస్తున్న ఎమ్మేల్యేకు ప్రజలు బుద్ధి చెప్పే

రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. దళితులు, అఖిలపక్షం నాయకులకు ఎమ్మేల్యే బేషరతుగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో టిఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గాజుల మహేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, బిఎస్పీ మండల అధ్యక్షులు నవీన్, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పాల్వాయి సూరయ్య, సిపిఎం పార్టీ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్, సారగుండ్ల సిద్దయ్య, పాల్వాయి వెంకన్న, సునిల్, నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా పనిచేయాలి

శాలిగౌరారం 26 ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ పరిస్థితులకు అనుగుణంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని వంగమర్తిలో బిఆర్ఎస్ గ్రామశాఖ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి సర్వయ్య, అయితగోని వెంకన్నగౌడ్ హాజరై మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి ఎమ్మేల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్‌ను మూడోసారి అత్యధిక మెజార్టితో గెలిపించాలని తెలిపారు. కావున గ్రామశాఖ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన దేగల మహేష్ ఆ పార్టీకి రాజీనామా చేసి మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కందుల అనిత, మార్కెట్ డైరెక్టర్ సకినాల నర్సయ్య, గ్రామశాఖ అధ్యక్షులు దేగల ఎలీషా, వార్డుమెంబర్లు రూపని యాదగిరి, చిలుకూరి లక్ష్మయ్య, ముఖ్య నాయకులు ఐలపాక నాగరాజు, బండమీది రమేష్, బూత్కూరి అంతిరెడ్డి, బెల్లి మహేష్, రూపని రాంమూర్తి, ఐలపాక శ్రీను, పోలపాక చింటు, గడ్డిపర్తి అశోక్, గట్టు జానకిరాములు, చందు, జాని, శివ, ప్రశాంత్, సునిల్, సంపత్, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ప్రజా ప్రతినిధుల రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

తుంగతుర్తి 26 ప్రభాతవార్త

మే 30న నల్గొండలో జరిగే మాజీ ప్రజా ప్రతినిధుల 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని తుంగతుర్తి మాజీ ఎంపిపి, మాజీ ప్రజా ప్రతినిధుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ సీతయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల పరిధిలోని బండరామారం గ్రామంలో శుక్రవారం సభకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక మాజీ ప్రజా ప్రతినిధుల సంఘం 4వ మహాసభ ఈ నెల 30వ తేదిన నల్గొండలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభకు సంఘం గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో పాటు ఉమ్మడి నల్గొండలోని శాసన సభ్యులందరూ హాజరవుతున్న ఈ మహాసభను పార్టీలకు అతీతంగా స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గట్టు వెంకటనారాయణ, మాజీ సర్పంచ్‌లు గడ్డం ఉప్పలయ్య, ఆకారపు సైదులు పాల్గొన్నారు.

జూన్ 4న లింగాయత్‌ల మహార్యాలీ

నల్లగొండ టౌన్, మే 26 ప్రభాతవార్త

జూన్ 4వ తేదీన లింగాయత్ సమన్వయ సమితి ఆధ్వర్యంలో హైద్రాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఛలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లింగాయత్ సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెన్న ఈశ్వరప్ప తెలిపారు. శుక్రవారం పట్టణంలోని శ్రీ బసవేశ్వర భవనంలో జిల్లా వీరశైవ లింగాయత్ సమన్వయ సమితి సమావేశంలో ఛలో హైద్రాబాద్ లింగాయత్ మహా ర్యాలీ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వీరశైవ లింగాయత్, లింగ బలిజ కులస్తులను ఓబిసి జాబితాలో చేర్చి తమకు న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రంలో 40 అసెంబ్లీ నియోజకవర్గాల్లో లింగాయత్‌ల ప్రాబల్యం ఉందని అన్ని రాజకీయ పార్టీలు

వీరశైవ లింగాయత్‌లకు పది అసెంబ్లీ స్థానాలను, మూడు పార్లమెంట్ స్థానాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. వీరశైవ లింగాయత్ కోసం ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి దానికి పది వేల కోట్లను కేటాయించి లింగ బలిజ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం లింగాయత్‌ల కోసం నామినేట్ పోస్టులలో ప్రాధాన్యతను కల్పించాలని కోరారు. విద్య, ఉద్యోగం, సంక్షేమ రంగాలలో నష్టపోతున్న లింగ బలిజ కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం కావాలంటే బలిజలను ఓబిసి జాబితాలో చేర్చాలన్నారు. ఛలో హైద్రాబాద్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున బలిజ కులస్తులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగాయత్ సమన్వయ సమితి జాతీయ నాయకులు అవినాష్, గౌరవ అధ్యక్షులు పటోళ్ల సంగమేశ్వర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె. నాగరాజు, మామిడి శ్రవణ్, శాంతికుమార్, శివప్ప తదితరులు పాల్గొన్నారు.

రివర్ నిమ్స్‌లో విజయవంతంగా ఓపెన్ హార్ట్ బైపాస్ సర్జరీ

నల్లగొండ టౌన్, మే 26 ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా చరిత్రలోనే మొదటిసారిగా ఓపెన్ హార్ట్ బైపాస్ సర్జరీని ఈ నెల 20న స్థానిక రివర్ నిమ్స్ ఆసుపత్రిలో వైద్య బృందం కార్డియాలజీ విభాగంలో ప్రపంచ స్థాయి అత్యాధునిక కార్పోరేట్ తరహా వైద్య సేవలను నల్లగొండ రివర్ నిమ్స్ అందిస్తున్నట్లుత, బైపాస్ సర్జరీని విజయవంతం చేసినట్లు ఆసుపత్రి కార్డియాలజిస్టు డాక్టర్ పవన్‌తేజ తెలిపారు. శుక్రవారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని దుప్పలపల్లి గ్రామానికి చెందిన శంకరయ్య గుండె సంబంధిత వ్యాధితో భాదపడుతూ ఆసుపత్రికి రావడంతో అతడిని పరీక్షించి వైద్య పరీక్షలు చేసి ఈ నెల 20న ఓపెన్ హార్ట్ బైపాస్ సర్జరీ విజయవంతంగా పూర్తి చేసి శుక్రవారం డిశ్చార్జి చేసినట్లు తెలిపారు. అదే రోజు మరో పేషెంట్‌కు గుండె లోపలి రక్తనాళాలకు స్టంట్ వేసినట్లు తెలిపారు. నల్లగొండ పట్టణంలో కార్పోరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని

పేర్కొన్నారు. ఆసుపత్రి ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు అనేక మంది రోగులకు గుండెకు సంబంధించిన స్టాండ్స్ వేసి రోగుల ప్రాణాలను కాపాడినట్లు వివరించారు. ఈ సమావేశంలో డాక్టర్ రాఘవేంద్రరెడ్డి, డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి, డాక్టర్ రాజేశ్వర్‌రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

నల్లగొండ ఐటి హబ్‌కు విశేష స్పందన

నల్లగొండ టౌన్, మే 26 ప్రభాతవార్త

మరో రెండు నెలల్లో ప్రారంభం కానున్న నల్లగొండ ఐటి హబ్‌కు వివిధ సంస్థల నుండి విశేష స్పందన లభిస్తుంది. నిన్నటి వరకు 16 కంపెనీలు ఎంఓయులు పురపాలక శాఖ మంత్రి కెటిఆర్‌తో కుదుర్చుకున్న విషయం విదితమే. తాజాగా అందిన సమాచారం మేరకు మరో ఆరు సంస్థలు ఎంఓయులపై సంతకాలు చేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. మొత్తం 22 సంస్థలు నల్లగొండ ఐటి హబ్‌లో తమ సంస్థలు ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చాయి. శుక్రవారం కెబికె బిజినెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజర్ అరుణ్‌కుమార్ జక్కి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డితో సమావేశమై తమ సంస్థకు నల్లగొండ ఐటి హబ్‌లో అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వివిధ దేశాల్లో ఉన్న ఉమ్మడి నల్లగొండకు చెందిన ఎన్ఆర్ఐలు నల్లగొండ ఐటి హబ్ నుండి తమ సంస్థలు నడపడానికి ఉత్సాహం చూపిస్తున్నారని వారందరికీ స్వాగతం పలుకుతున్నామని దీంతో నల్లగొండ యువతకు మంచి అవకాశాలు లభిస్తాయని ఇందుకు తమ సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు.

పట్టణ ప్రగతి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్

కోదాడ టౌన్, మే 26 ప్రభాతవార్త

పురపాలక సంఘ పరిధిలోని 31వ వార్డులో జరుగుతున్న పట్టణ ప్రగతి పనులను శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ ప్రగతిలో భాగంగా పట్టణంలోని అన్ని వార్డులలో మౌళిక సదుపాయాల కల్పన, పరిశుభ్రత, పచ్చదనంతో పట్టణం వెల్లివిరిసేలా చర్యలు చేపడతామన్నారు. రోడ్లు, డ్రైనేజిల నిర్వహణ, సీజనల్ వ్యాధులుపై ముందస్తు జాగ్రత్తలు, నివారణ చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తిపిరిశెట్టి సుశీల రాజు, వార్డు ఆఫీసర్ తనీష్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విత్తన దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు

మర్రిగూడ, మే 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని శివన్నగూడ, రామిరెడ్డిపల్లి గ్రామాల్లోని పలు విత్తన దుకాణాలను శుక్రవారం పోలీస్, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఎస్ఐ రంగారెడ్డి, ఎంవో స్పందనలు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు దుకాణాల్లో విత్తనాల స్టాక్, నాణ్యత, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైసెన్స్‌లు కలిగిన డీలర్లు నాణ్యత కలిగిన విత్తనాలను మాత్రమే రైతులకు అందజేయాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా రైతులు కూడా అధీకృత డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన వాటికి సంబంధించి బిల్లులు తీసుకోవాలన్నారు. వారి వెంట ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

పలు శుభకార్యాల్లో పాల్గొన్న చల్లమల కృష్ణారెడ్డి

మర్రిగూడ, మే 26 ప్రభాతవార్త

టిపిసిసి ఉపాధ్యక్షుడు, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చల్లమల్ల కృష్ణారెడ్డి శుక్రవారం మండలంలో పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. లెంకలపల్లి జాన్‌పహాడ్ సైదులు 7వ వార్షికోత్సవ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా దామెరభీమనపల్లి గ్రామానికి చెందిన కోఆప్షన్ మెంబర్ ఫక్రుద్దీన్ కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు ముద్దం నర్సింహాగౌడ్, సిరపంగి శ్రీనివాస్, పగిళ్ల యాదయ్య, కృష్ణయ్య, ఇజ్రాయెల్, దేవదాసు, లోకేష్, తిరుపతయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశం

చిట్యాల రూరల్, మే 26 ప్రభాతవార్త

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో జూన్ 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు జరగనున్న శ్రీశ్రీశ్రీ ఆదిపరాశక్తి లక్ష్మీదేవమ్మ - మారమ్మ అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం, గ్రామ బొడ్రాయి(నాభిశిల) సప్తమ వార్షికోత్సవ ఏర్పాట్లపై శుక్రవారం నార్కెట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆర్డీవో ఎం. జయచంద్రారెడ్డితో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సీఐ శివరాంరెడ్డి, ఎంపీవో పద్మ, పంచాయితీ కార్యదర్శి కృష్ణయ్య, సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహా, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు

చిట్యాల రూరల్, మే 26 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేరొన్నారు. మండలంలోని వనిపాకల గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, యువకులు శుక్రవారం నార్కెట్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ మేడి నర్సింహా, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పరై యాదయ్య, నాయకులు గుడుగుంట్ల మల్లిఖార్జున్, తోట్ల మధ, బరై సంజీవ, భోనగిరి నవీన్, పరై శ్రీనులతో పాటు పలువురు యువకులు ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో పార్టీలో చేరగా వారికి ఆయన గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కెసిఆర్ నేతృత్వంలో దేశంలోనే రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడి లింగమ్మ నర్సింహా, ఎ ంపిటిసి ఏళ్ల ప్రభావతి, సత్యనారాయణరెడ్డి, కర్నాటి ఉప్పల్‌రెడ్డి, మేడి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

చేకూరి పరమేష్‌కు డాక్టరేట్

చిట్యాల రూరల్, మే 26 ప్రభాతవార్త

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన చేకూరి పరమేష్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి జియాలజి విభాగంలో డాక్టరేట్ అందుకున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం జియాలజీ విభాగంలో ప్రొఫెసర్ పాండురంగారెడ్డి పర్యవేక్షణలో భూగర్భ జలాలు(గ్రౌండ్ వాటర్) అనే అంశంపై సమర్పించిన పరిశోధనా గ్రంధానికి గాను ఈ డాక్టరేట్ ప్రకటించినట్లు తెలిపారు. ఈ డాక్టరేట్‌ను తన తండ్రి భిక్షమయ్యకు అంకితం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి చేకూరి గణేష్, చేకూరి మల్లేష్, చేకూరి నరేష్, చింతకింది శివాజి, రెడపాక శ్రీనివాస్, లక్ష్మణ్, సైదులు తదితరులు శుక్రవారం ఆయనకు శాలువాలు కప్పి అభినందించారు.

వెంకట్ నరసింహారెడ్డిని సన్మానించిన పిఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకట్‌స్వామి

నకిరేకల్, మే26, ప్రభాతవార్త:

తను పని చేసిన అన్ని ప్రభుత్వ శాఖలలో ప్రజల అధికారిగా ప్రత్యేకించి పేదల పెన్నిధిగా పేరు ప్రఖ్యాతులు గడించి ప్రభుత్వాలను మరియు ప్రజలను శరవేగంతో అభివృద్ధి పథంలోకి నడిపిస్తూ ఇటీవలే ఐఎఎస్ పదోన్నతి పొందిన టిఎస్ఐఐసి యండి ఇ. వెంకట్‌నరసింహారెడ్డి అత్యంత ప్రతిభాశాలురైన రాష్ట్ర స్థాయి అధికారులలో ఒకరని, 2004లో తాను వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శిగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తున్న క్రమంలో యండి రంగారెడ్డి జిల్లా డిఆర్‌డిఏ పిడి గా వారు చేసిన అద్భుతమైన కృషిని చూశానని ప్రజా పోరాట సమితి (పిఆర్‌పిఎస్) రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకట్‌స్వామి తెలిపారు. శుక్రవారం రోజున హైద్రాబాద్‌లోని పరిశ్రమల భవన్‌లో ఐఎఎస్ పదోన్నతి పొందినందున తమ సంస్థ తరపున యండిని ఘనంగా సన్మానించారు. పారిశ్రామికీకరణ జరిగే క్రమంలో కాలుష్య ఫార్మా కంపెనీలను తప్పించి కాలుష్య రహిత పరిశ్రమలను ప్రోత్సహించడంలో ఇటీవల యండి తీసుకుంటున్న చర్యలు అద్భుతంగా ఉన్నవనీ, భూసేకరణలో రైతుల, పేదల అసైన్డ్ భూములను తప్పించాలని యండి ని కోరినట్లు నూనె వెంకట్‌స్వామి తెలిపారు.

కందాల వెంకట్‌రెడ్డి సతీమణి వర్థింతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

నకిరేకల్ మే 26, ప్రభాతవార్త:

లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ సెంటెన్నీయల్ శుక్రవారం రోజున మధ్యాహ్నం 12.30 ని.లకు మన క్లబ్ ట్రెజరర్ కందాల వెంకట్‌రెడ్డి సతీమని యొక్క వర్థింతి సందర్భంగా కందాల కాంప్లెక్స్ వద్ద సుమారు 300 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి వారి కుమారుడు, అధ్యక్షుడు మారిడి చంద్రశేఖర్ శెట్టి, ప్రధాన కార్యదర్శి వంటెపాక సోమేష్, సూదిరెడ్డి బాబురెడ్డి, యానాల రాంరెడ్డి, ఇతర లయన్ సభ్యులు అందరూ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసినందుకు ధన్యవాదములు తెలుపుచున్నామన్నారు.

రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీల్లో పాల్గొనాలి

నకిరేకల్, మే26, ప్రభాతవార్త:

నకిరేకల్ నియోజకవర్గంలోని యువతీ యువకులు రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్‌లో పాల్గొని, తమ మేధస్సును పెంపొందించుకోవడంతో పాటు ఎన్నో బహుమతులు గెలుపొందవచ్చని మాజీ ఎమ్మెల్యే వేదాస్ వెంకయ్య అన్నారు. నకిరేకల్‌లో ఆయన మాట్లాడుతూ జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నారని నకిరేకల్ నుంచి అధిక సంఖ్యలో యువతీ యువకులు క్విజ్ పోటీల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. 60నిమిషాల్లో 60 ప్రశ్నలు ఉంటాయని, యువతీ యువకులు 7661899899 నెంబర్‌కు ఫోన్ చేసి దరఖాస్తు చేసుకోవాలని అలాగే రిఫెరల్ కోడ్ 1300 సంఖ్యని ఎంటర్ చేయాలని ఆయన సూచించారు.

ముందస్తు అరెస్ట్‌లను నిరసిస్తూ కాంగ్రెస్ ఆందోళన

దామరచర్ల మే 26 ప్రభాతవార్త

దామరచర్ల మండలకేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేయడంపై నిరసి స్తూ ఆందోళన కార్యక్రమం చేపట్టారు. మిరా ్యలగూడలో పలు కార్య క్రమాలలో పాల్గొనేందుకు టిఆర్ఎస్ మంత్రు లు హరీష్‌రావు, జగదీష్‌రెడ్డి రాక సందర్భంగా గురువారం రాత్రి కాంగ్రెస్ కీలక నేతలను పోలీసులు అదుపులోకితీసుకోవడంతో అట్టి విషయంపై నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్నయాదవ్ ఆ ధ్వర ్యంలో కాంగ్రెస్ నాయకులు దామరచర్లకు భారీగా తరలివచ్చి ప్లకార్డులు ధరించి అక్రమంగా అరెస్ట్ చేయడంఅన్యాయమన్నారు. పోలీసులు అధికారపార్టీకి కొమ్ముకాస్తు నాయకుల్లా వ్యవహరిస్తున్నారని, ఇచ్చిన హామీలను నెరవేర్చలేని తెలంగాణ ప్రభుత ్వ ం పోలీసుల అండతో ప్రశ్నించే గొంతుకలను నొక్కుతున్నారంటూ అద్దంకి- నార్కట్ పల్లి రహదారిపై నిరసన కార్యక్రమం చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు అందోళనకారులను అదుపు లోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చల్లా అంజిరెడ్డి, బంటు కిరణ్, ధీరావత్ భాష్యనాయక్, సదా నందం, మోహన్‌నాయక్, దుర్గ, చిన్నయ్య, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన గిరిజనులకు అటవీ హక్కు పత్రాలు ఇప్పించాలని మంత్రి హరీష్‌రావుకు వినతి

నేరేడుచర్లటౌన్ మే 26 ప్రభాతవార్త

సూర్యపేట జిల్లా పాలకీడు మండలంలోని బెట్టెతండా, పాచ్యతండా, చెరువుతండ, కొత్తతండా, కలె ్లటతండ,శూన్య పాడ్, దేవరతండా, మీగడం పాడు తండాలకు చెందిన అర్హులైన గిరిజనులకు అటవీహక్కు పత్రాలు ఇప్పించాలని శు క్రవారం నేరేడుచర్లకు వచ్చిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు పాలకీడు జడ్‌పిటిసి మాలోతు బుజ్జి మోతీలాల్ నాయక్‌లు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ తండాలకు చెందిన గిరిజనులు గ్రామసభ దా ్వరాహక్కు పత్రాల కొరకు దరఖాస్తు చేసుకున్నారని, గ్రామసభలో ఆమోదం పొందిన లబ్దిదారుల భూమివివరాలు, పాలిగ్రాఫ్ మ్యాప్‌ల ద్వారా సంబంధిత అధికారులు గుర్తించి హుజూర్‌నగర్ సబ్‌డివిజనల్ లెవల్ కమిటికి పంపించినప్పటికీ ఎస్‌డి, ఎల్‌సి సమావేశంలో అధికారులు నిర ్లక్ష్యంగా వ్యవహరించి అర్హులైన గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని, రోఫ్ర చట్టం స్ఫూర్తితో ముఖ్యమ ంత్రి కెసిఆర్ ఎంతో ప్రతిష్టాత్మ కంగా తీసుకొని ప్రారంభించిన పోడుభూముల హక్కు ప త్రాల పంపిణీ ప్రక్రియను కిందిస్థాయి అధికారులు నీరుగారుస్తున్నారని, వెంటనే గ్రామసభలో ఆమోదం పొంది న గిరిజనులు వెంటనే అటవీ హక్కు పత్రాలు ఇప్పించాలని వినతిపత్రంలో కోరారు.

మాడా నిధులు మంజూరు చేయాలని మంత్రి హరీష్‌రావుకు వినతిపత్రం అందజేత

అడవిదేవులపల్లి మే 26 ప్రభాతవార్త

మండలపరిధిలోని వెనుబడిన గిరిజన వర్గాలకు చెందిన ట్రైకార్ (మాడా) నిధులు ఆర్థికశాఖ అనుమతి లేక జాప్యంఅవుతున్న కారణంగా ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయాలని శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోఆత్మీయ సమ్మేళనానికి హాజరైన ఆరోగ్య, ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు ఎమ్మెలే ్య క్యాంప్ కార ్యాలయంలో అడవిదేవులపల్లి మండల యువజన విభాగం ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్ యువజన అధ్యక్షులు కొర్ర అశోక్‌నాయక్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ యువజన అధ్యక్షులు కొర్ర అశోక్‌నాయక్‌మాట్లాడుతూ 2021, 2022, 2023 సంవత్సరాలకు సంబంధించిన మాడా లోన్స్ నిధులు మండలంలోరు.60 లక్షలు మంజూరు కావలసి ఉన్నాయని, ఈ నిధులు ఆర్థికశాఖ అనుమతి లేక మంజూరుకు అనుమతి నోచుకోలేద ని, మూడు నెలలకిందన ట్రైకార్ నిధులకు సంబంధించిన చెక్కుల జనరేట్ అయి బడ్జెట్ విడుదల కాక పెండింగ్‌లో ఉన్నందున ప్రత్యేక చొరవ చూపి నిధులు మంజూరు చేయాలని మంత్రి హరీష్‌రావుకు వినతిపత్రం ద్వారా తెలియజేసినట్లు తెలిపారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలను అమ్మాలి

- విజిలెన్స్ సిఐ గౌస్

మేళ్ళచెరువు మే 26 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో శు క్రవారం విజిలెన్ ్సశాఖ, వ్యవసాయచీశాఖ ఆధ్వర్యంలో విత్తనముల దుకాణములను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విజిలెన్స్ సిఐ గౌస్ మాట్లాడుతూ విత్తనములు అమ్మే దుకాణ దారులు రైతులకు నాణ్యమైన విత్తనాలను అమ్మాలని, బిల్లులు తప్పని సరిగా ఇవ్వాలని కోరారు. నాణ్యతలేని ఫీఫ్ క్వాలిటి విత్తనములు, అనుమతి లేని కంపెనీల విత్తనములు అమ్మిన వారిపై చట్టపరమైన కఠన చర్యలుంటాయని హెచ్చరించారు. స్థానికంగా ఉన్న అన్ని షాపులను పరిశీలించి తనిఖీ చేశారు. ఈ కార్య క్రమంలో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, వెంకటరెడ్డి, వీరనాగరాజుతోపాటు విజిలెన్స్, వ ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఎలక్షన్స్ వస్తే తప్ప గుర్తుకురాని రోడ్ల మరమ్మతులు

గుర్రంపోడ్, మే26, ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి నుండి నల్లగొండ రహదారిలో ప్రస్తుతం పాల్వాయి గ్రామం నుండి కనగల్ వరకు రోడ్డు గుంతలు గుంతలుగా ఉండటం వల్ల వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ దారిలో ప్రతి రోజు వందలకు పైగా సంఖ్యలలో వాహనాలు వస్తూ, పోతూ ఉండడం వల్ల రోడ్డు మొత్తం గుంతలు గుంతలుగా ఏర్పడుతున్నది. రానున్న వర్షాకాలంలో ఇలాగనే ఉంటే వర్షం నీరు పేరుకుపోయి గుంతలు పెద్దవిగా అయ్యి ప్రమాదాల జరగడం వలన వాహనదారులకు తీరనిలోటు ఏర్పరిచేలా ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఈ రోడ్డు మరమ్మతులు చేయించాలని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

సమాజ ఉన్నతికి విశ్వవిద్యాలయాలు పాటుపడాలి

- న్యాక్ చైర్మన్ కృష్ణన్ భాస్కర్

నార్కట్‌పల్లి, మే 26 ప్రభాతవార్త

నేటి సమాజం విసురుతున్న సవాళ్ళను పరిశోధనలుగా మార్చి వాటికి సరైన పరిష్కారాలను అందించి సమాజ ఉన్నతికి విశ్వవిద్యాలయంలోని ప్రతి ఒక్క విభాగం కృషి చేయాలని నేషనల్ అసెస్మెంట్ అక్రిడిషన్ కౌన్సిల్ సభ్యుల చైర్మన్ డా॥కృష్ణన్ భాస్కర్ అన్నారు.మూడు రోజుల పరిశీలన కార్యక్రమం పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన నిష్క్రమణ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మూడు రోజుల తమ కార్యక్రమం విజయవంతంగ ఆముగిసిందని, అన్ని శాఖల యొక్క పనితీరును క్షుణ్ణంగా పరిశీలించే అవకాశం తమకు దక్కిందని, నూతనంగా ఏర్పడిన విశ్వవిద్యాలయాలు సైతం మెరుగైన ప్రతిభను కనబరచడం ఎంతో అభినందనీయమని అన్నారు.స్ఫూర్తిదాయకమైన నాయతక్వంతోపాటు సుశిక్షితులైన సిబ్బంది వ్యవస్థ నిర్మాణానికి అవసరం అన్నారు.తెలంగాణసంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా విశ్వవిద్యాలయం వారు ఏర్పాటు చేసిన ఆతిధ్యాన్ని కీర్తించారు.నిధుల కొరత, కాంట్రాక్టు సిబ్బంది వంటి తదితర సమస్యలు ఉన్నప్పటికీ మెరుగైన ప్రతిభ కనబరిచారని ఆయన అన్నారు.పూర్వ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పూర్వ రిజిస్ట్రార్‌లు తెలిపి వివరాలు వారిని సంతృప్తి నరిచాయని, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని, అన్ని శాఖలలో మరింత మెరుగైన ప్రగతిని సాధించాలని ఆయన సూచించారు. పరిశీలన సమయంలో న్యాక్ సభ్యుల తోడ్పాటు,సిబ్బంది సహకారాన్ని వివరించి వారికి కృతజ్ఞతుల తెలిపారు ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి. విశ్వవిద్యాలయ అభివృద్ధికి అవసరమైన నిధులను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ తుమ్మ కృష్ణారావు,ఆచార్యులు అల్వాల రావు, డా॥కవిత శ్రీదేవి, డా॥లక్ష్మీ ప్రభ, పాలకమండలి సభ్యులు డా॥కొప్పుల అంజిరెడ్డి, డా॥ఆకుల రవి, డా॥మిర్యాల రమేశ్, డా॥ప్రేమ్ సాగర్, డా॥మద్దిలేటి, డా॥ఉపేందర్ రెడ్డి, కళాశాలల ప్రిన్సిపాల్‌లు ఆచార్యులు అన్నపూర్ణ, రేఖ, అరుణప్రియ, సరిత, యాదవ రెడ్డి, బోధన బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెట్లతోనే మానవ మనుగడ

ప్లాస్టిక్ వాడకంను తగ్గించాలి

నార్కట్‌పల్లి, మే 26 ప్రభాతవార్త

చెట్లతోనే మానవి మనుగడ అని జీవవైవిద్య జిల్లా కమిటి సభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జీవ వైవిద్య పరిరక్షణ అవార్డు గ్రహీత సురేశ్ గుప్త అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన “జీవ వైవిద్యం పర్యావరణ పరిరక్షణ” అంశంపై ఆవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.ప్లాస్టిక్ వాడకం తగ్గించి, చేనేత వస్త్రాలను ఉపయోగించడం, మొక్కటు నాటడం, యోగ ఆసాధన , నవధాన్యాల ఆహారం స్వీకరించడం, సేంద్రీయ పద్ధతుల్లో సాగు చేసిన కూరగాయల్ని తినాలని ఆయన అన్నారు.చెట్లు తగ్గడంతో ఆక్సిజన్ శాతం తగ్గిందని , శ్వాసకు ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. సమాజం సర్వతోముఖాభివృద్ధికి అందరూ కట్టుబడి ఉండాలని సూచించారు. మే 22 జీవవైవిద్య దినోత్సవం, జూన్ 5 పర్యావరణ పరిరక్షణ దినోత్సవాలను పురస్కరించుకుని ప్రజలందరూ విధిగా ప్లాస్టిక్ నిషేధానికి పూనుకోవాలని, తడి పొడి చెత్తలను వేరు చేసి వర్మికంపోస్టును తయారు చేయాలని, నీటిని పొదుపుగా వాడాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి యాదగిరి గౌడ్ కోరారు.కార్యక్రమంలో డిపిఎం బెనర్జీ, మోహన్ రెడ్డి, మండల సమాఖ్య సభ్యులు, విఓఏలు, సిసిలు తదితరులు పాల్గొన్నారు

పలువురిని పరామర్శించిన మాజి ఎమ్మెల్యే వేముల

నార్కట్‌పల్లి, మే 26 ప్రభాతవార్త

నార్కట్‌పల్లి మండల కేంద్రానికి చెందిన కాసం లింగయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందగా నకిరేకల్ మాజి శాసన సభ్యులు వేముల వీరేశం ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన సంతాపాన్ని తెలిపారు. మండలంలోని పోతినేనిపల్లి గ్రామానికి చెందిన ఏర్పుల మల్లయ్య మృతి చెందడంతో ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట స్థానిక నాయకులు ,గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

మండల అభివృద్ధికి కష్టపడిపనిచేస్తాం

నార్కట్‌పల్లి, మే 26 ప్రభాతవార్త

మండల అభివృద్ధికి కష్టపడి పని చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతామని నార్కట్‌పల్లి మండల జూనియర్ పంచాయితీ కార్యదర్శులు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమిర్త లింగయ్యకు మాట ఇచ్చారు.జూనియర్ పంచాయితీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం ఎమె ల్యేను మండల కేంద్రంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాలతో సన్మానించి కతజ్ఞతలు తెలిపారు.

క్రమబద్ధీకరణ నిర్ణయం పట్ల కృతజ్ఞతలు

నార్కట్‌పల్లి, మే 26 ప్రభాతవార్త

జూనియర్ పంచాయితీ కార్యదర్శుల క్రమబద్ధీకరణపై ముఖ్యమంత్రి కేసీఆర్ సానుకూలంగా స్పందించి తగిన ఆదేశాలను జారీ చేసిందుకు గాను ఆయనకు తమ తరపున కృతజ్ఞతలు తెలపాలని భువనగిరి జిల్లా రామన్నపేట మండల జూనియర్ పంచాయితీ కార్యదర్శులు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యను కోరారు.శుక్రవారం నార్కట్పల్లి క్యాంపు కార్యా లయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్ప గుచ్ఛాలను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

జాతర ఏర్పాట్లపై సమీక్ష

భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి -ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, మే 26 ప్రభాతవార్త

జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమిర్త లింగయ్య సంబంధిత అధికారులకు సూచించారు.జూన్ 1 నుండి 5 వరకు చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ ఆదిపరాశక్తి శ్రీ లక్ష్మీదేవమ్మ మరియు బొడ్రాయి సప్తమ వార్షికోత్సవ జాతర ఏర్పాట్లపై శుక్రవారం నార్కట్‌పల్లి క్యాంపు కార్యాయలంలో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు.ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని ఆయన ఆదేశించారు.

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారు

నార్కట్‌పల్లి, మే 26 ప్రభాతవార్త

మహానాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్న పథకాలకు, రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లి ంగయ్య అన్నారు.శుక్రవారం చిట్యాల మండలం వనిపాకల గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు నార్కట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో ఆయన సమక్షంలో పార్టీలో చేరారు.వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.గులాబీ కండువాలు కపప్పుకున్నవారిలో మాజి సర్పంచ్ మేడి నర్సింహ్మ, మార్కెట కమిటి డైరెక్టర్ పరై యాదయ్య, గుడుగుంట్ల మల్లికార్జున్, తోట్ల మధు, బరై సంజీవ, బోనగిరి నవీన్, పరై శ్రీను, తదితరులు ఉన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ మేడి లింగమ్మ, ఎంపిటిసి ఏళ్ళ ప్రభావతి సత్యనారాయణ రెడ్డి, కర్నాటి ఉప్పల్ రెడ్డి, మేడి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

మృతులకు నివాళులు అర్పించిన చిరుమర్తి

నార్కట్‌పల్లి, మే 26 ప్రభాతవార్త

మండలంలోని పోతినేనిపల్లి గ్రామానికి చెందిన ఏర్పుల మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో శుక్రవారం ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య.10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి వారికి ధైర్యాన్ని కల్పించారు.నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన కాసం లింగయ్య అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న ఆయన లింగయ్య మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపాన్ని తెలిపారు.స్థానిక నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట మృతులకు నివాళులు అర్పించారు.

పాలెం గ్రామంలో గ్రంథాలయం నిర్మాణానికి శ్రీకారం

నకిరేకల్, మే26, ప్రభాతవార్త:

నకిరేకల్ నియోజకవర్గంలోని చైర్మన్ డా. దూదిమెట్ల సొంత గ్రామం పాలెంలో రాజ్యసభ సభ్యులు బిఆర్ఎస్ పార్లమెంటరీ నేత డాక్టర్ కేశవరావు రూ. 10లక్షల నిధులతో గ్రామంలో గ్రంథాలయ నిర్మాణానికి గ్రామ ప్రజలందరికి సహకారంతో రామన్నపేట డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బెల్లి యాదయ్య సమక్షంలో సమావేశం నిర్వహించి చైర్మన్ దూదిమెట్ల అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏకుల కవిత విజయ్, ప్రద్యుమ్నాచారి, తాటిచెట్టు శ్రీనివాస్, చెగోని యాదగిరి, నోముల కేశవరాజు, బొంకురి బిక్షం, ట్రస్ట్ సభ్యులు నోముల మనోహర్, మాజీ ఎంపిటిసిలు యం స్వామి, ఎన్. వెంకటయ్య, ఉప సర్పంచ్ మల్లారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ తాటిపాముల లింగయ్య, బొబ్బలి యాదగిరి, బొబ్బలి కిరణ్, టి. రాములు, బొంత మల్లేష్, నోముల తేజ, వెంకట్‌రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లిలో మంత్రి హరీష్‌రావు సుడిగాలి పర్యటన

గరిడేపల్లి, మే 26 ప్రభాతవార్త :
గరిడేపల్లి మండలంలో శుక్రవారం రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖామాత్యులు తన్నీరు హరీష్‌రావు సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో 20లక్షలతో నిర్మించే పల్లె దవఖాన నిర్మాణపు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. రాయినిగూడెం గ్రామంలో పల్లె దవఖానను ప్రారంభించారు. పొనుగోడులో సుమారు 30ఏండ్ల క్రితం ఆసుపత్రి నిర్మాణంకోసం గ్రామస్తులు స్థలాన్ని ఉచితంగా అందచేశారు. ఆస్థలంలో నేడు పల్లె దవఖాన పేరుతో శ్రీకారం చుట్టుకుంది. ప్ర భుత్వం మంజూరు చేసిన 20లక్షలతో పాటు గ్రామస్తులు పలువురు దాతలుగా ముందుకొచ్చి విరాళాలు అందిస్తుండటంతో కోటి రూపాయలతో పెద్ద ఆసుపత్రిని నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారు. విషయం తెలుసుకున్న మ్రంతి హరీష్‌రావు పొనుగోడు గ్రామస్తులను, సర్పంచును ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో రా ష్ట్ర విద్యుత్‌శాఖా మాత్యులు జగదీశ్‌రెడ్డి, ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి, ఎంపిపి పెండెం సుజాతశ్రీని వాస్‌గౌడ్, మాజి మార్కెట్ కమిటి ఛైర్మన్ కడియం వెంకటరెడ్డి,జడ్‌పిటిసి పోరెడ్డి శైలజ, మార్కెట్‌కమిటి డైరక్టర్ పెండెం వీరయ్యగౌడ్, పొనుగోడు, రాయినిగూడెం సర ్పంచులు జోగు సరో జనీపిచ్చిరెడ్డి, దోసపాటి స్వరూపబిక్షం, మండల బిఆర్ఎస్ పార్టీ మాజి అధ్యక్షులు జోగు అరవిందరెడ్డి, ఎంపిటిసి రాంసైదులుతో పాటు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కృష్ణానాయక్‌తో పాటు మండలంలోని పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు,అధికారులు, వైద్య ఆరోగ్యసిబ్బంది, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖానాను ప్రారంభించిన మంత్రులు హరీష్‌రావు, జగదీష్‌రెడ్డిలు

నేరేడుచర్లటౌన్ మే 26 ప్రభాతవార్త: నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో రామాపురంలో నిర్మించిన బస్తీ దవాఖానాను శుక్రవారం రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, రా ష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డిలు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ప్రభుత్వ వైద్యం అందుబాటులో ఉండేవిధంగా పట్టణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాలలో భాగంగా మున్సిపాల్టీ పరిధిలో రామాపురంలో రూ.13లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన బస్తీ దవాఖానాను వేద పండితులు ఉగ్రదండి శివప్రసాద్‌శర్మ, మోదుగు శ్రీనివాసశాస్త్రిల వేదమంత్రాల మధ్య మంత్రులతోపాటురాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి, నలమోతు చల్లా శ్రీలతారెడ్డి, ఎంపిపిలు లకుమళ్ల జ్యోతిభిక్షం, భూక ్య గోపాల్, పాలకీడు జడ్‌పిటిసి మాలోతు బుజ్జి మోతీలాల్‌నాయక్, మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ, చెరువుసంఘం చైర్మన్ యామిని వీరయ్య, సహకార సంఘ చైర్మన్ అనంతు శ్రీనివాస్‌గౌడ్, శాఖమూరి శ్రీకాంత్, తహసీల్దార్ వి.సరిత, వైద్యాధికారులు పున్న నాగిని, సీతామహాలక్ష్మి, కౌన్సిలర్లు కొదమగుండ్ల సరిత, నూకల సుగుణ, అలక సరిత, భాషా, వేమూరి నాగవేణి, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూ రి పెదసైదులు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

భాస్కర్‌రావు,బొల్లం మల్లయ్యయాదవ్, చిరుమర్తి లింగయ ్యలతో కలిసి ప్రారంభించారు. శిలాఫలకాన్ని మంత్రి హరీష్‌రావు ఆవిష్కరించగా, ఆస్పత్రి భవనాన్ని మం త్రి హరీష్‌రావు, వైద్యాధికారి గదిని ఎమ్మెలే ్య శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించారు. అనంతరం బస్తీ దవాఖానాకు వైద్యాధికారిగా నియమితులైన బండి వంశీకృష్ణను మంత్రులు, ఎమ్మెల్యేలు శాలువాలతో సన్మానించారు. మొదట రామాపురం గ్రామశివారునుండి మంత్రులను, ఎమ్మెల్యేలను మహిళలు కోలాట ప్రదర్శనలు, డప్పువాయిదా ్యల మధ్య పూలవర్షం కురిపించగా బస్తీదవాఖానా వద్దకు చేరుకోగా వేదపండితులు, అధికారులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ గుజ్జ దీపికాయుగంధ ర్, జిల్లా వైద్యాధికారి కోటాచలం, డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌వో హర్షవర్ధన్, జిల్లా మలేరియా అధికారి సాహితి, ఆర్డీవో వెంకారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్మన్

సిఎం కప్ రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు నేడు రిపోర్ట్ చేయాలి

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ : ఈనెల 28 నుండి 31 వరకు హైద్రాబాద్ నగరంలోని వివిధ క్రీడా స్టేడియాల్లో జరిగే రాష్ట్ర స్థాయి సిఎం కప్ క్రీడోత్సవాలకు నల్లగొండ జిల్లా తరపున ఎంపికైన వివిధ క్రీడలకు చెందిన క్రీడాకారులు నేడు ఉదయం 10 గంటలకు నల్లగొండ పట్టణంలో మేకల అభినవ్ అవుట్‌డోర్ స్టేడియంలో 2కలర్ పాస్‌ఫోటో సైజ్ ఫోటోలు, ఆధార్ ఒరిజినల్, జీరాక్స్ కాపీలతో రిపోర్ట్ చేయాలని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి మక్బూల్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు.

శిథిలావస్థలో యాదగిరిగుట్ట పాత మున్సిపల్ భవనం ..

- కొత్త భవనం మంజూరైనప్పటికి నిర్మాణానికి జాప్యం
- తాత్కాలికంగా పక్కనే ఉన్న లాడ్జీ లోకి మున్సిపల్ ఆఫీస్ ..
- మున్సిపల్ కార్యాలయంలో అడ్డుగోడ కట్టిన లాడ్జీ నిర్వహకులు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : యాదగిరిగట్టు మున్సిపల్ కార్యాలయం పాత భవనం కావడంతో ప్రస్తుతం శిథిలావస్థలో ఉంది. అయితే కొత్త భవనం నిర్మాణం కోసం సాంక్షన్ చేయించుకుని నిధులు మంజూరు అయినప్పటికి నిర్మాణానికి సమయం పడుతుంది. పాత మున్సిపాలిటీ భవనంలో కొద్ది రోజులు క్రితం కురిసిన వర్షానికి భవనం పై నుండి పేచ్చులు ఊడిపడడంతో అప్రమత్తమైన అధికారులు వెంటనే కౌన్సిలర్ సమావేశం నిర్వహించి వారి తీర్మానంతో పాత మున్సిపాలిటీ భవనానికి పక్కనే ఉన్నటువంటి మున్సిపాలిటీ స్థలంలో ఫంక్షన్‌హాల్ ఉంది. అందులో తాత్కాలికంగా మున్సిపల్ ఆఫీసు కొనసాగించాలని తీర్మానం చేసుకుని ఆఫీసును లాడ్జీలోకి మార్చారు. ఈ ఫంక్షన్‌హాల్‌ని గతంలో ఈ యాదగిరిగుట్ట గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు ఆరు సంవత్సరాలకు లీజు ఇచ్చారు. ఫంక్షన్‌హాల్ నిర్వాహకులు దీనిని లాడ్జీగా మార్చి నడిపిస్తున్నారు. లీజు పరిమితి దాడి కూడా సుమారు మూడు సంవత్సరాలు కావస్తుంది. ఫంక్షన్ హాల్ ఖాళీ చేయాలని గతంలో నోటీసులు ఇచ్చినప్పటికి నిర్వహణ కరోనా సమయంలో నష్టం వాటిలిందని కోర్టుకు వెళ్లి యధావిధిగా కొనసాగిస్తున్నారు. అయితే ప్రస్తుతం మున్సిపాలిటీ భవనం శిథిలావస్థలో ఉండడంతో తాత్కాలికంగా మున్సిపాలిటీ కౌన్సిలర్ల తీర్మానంతో ఆఫీసును ఈ లాడ్జీకి మార్చారు. లాడ్జీ నిర్వాహకులు గత రాత్రి మున్సిపల్ వారికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఆఫీసుకు వెళ్ళేదారిలో అడ్డుగోడ కట్టారు. ఈ సమాచారం తెలిన వెంటనే యాదాద్రి మున్సిపల్ కమీషనర్ మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్‌లు వెంటనే అక్కడికి చేరుకుని అక్రమంగా నిర్మించిన గోడను కూల్చివేశారు. లాడ్జీ నిర్వాహకులకు వెంటనే లార్జ్ ఖాళీ చేయాల్సిందిగా ఆదేశాలు చేశారు. లాడ్జీ నిర్వాహకులు మాత్రం ఖాళీ చేయుటకు ఒక నెల గడువు కావాల్సిందిగా కోరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట కమిషనర్ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్‌లు ఉన్నారు.

సంచార పశువైద్యశాల సేవలు సంతోషకరం
సర్పంచ్ శ్రీనునాయక్

దేవరకొండ,26మే,ప్రభాతవార్త: ఆపదలో ఉన్నవారు ఒక్క ఫోన్‌కాల్ చేస్తే అంబులెన్స్ రెక్కలుకట్టుకుని వచ్చి వాలుతుంది. రోజూ ఎంతోమంది ప్రాణాలు నిలుపుతున్నది.ఇదే తరహాలో ఇప్పుడు పశువులకు సేవలు అందించేందుకు 1962ప్రత్యేక వాహనం ప్రభుత్వం అందుబాటులోకి తేవడం సంతోషకరమని సర్పంచ్ నేనావత్ శ్రీనునాయక్ అన్నారు.శుక్రవారం మండలంలోని మర్రిచెట్టు తండా గ్రామంలో సంచార పశువైద్యశాల సిబ్బంది పశువులకు చికిత్స అందించారు.ఒక్క ఫోన్‌కాల్ చేస్తే ఇంటివద్దకు వచ్చి వైద్యులు ఉచితంగా పశువులకు వైద్యపరీక్షలు చేయడంతోపాటు ,మందులు పంపిణి చేసిన తీరుకు సర్పంచ్ సంతోషం వ్యక్తంచేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మూగజీవాల వైద్యంకోసం దూర ప్రాంతాలకు వెళ్లాలంటే ఎడ్లబండ్లలో,ట్రాక్టర్‌లలో తరలించడం కష్టతరంగా ఉండేదని, ఇలాంటి ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం 2016లో శ్రీకారం చుట్టి,ఇందుకోసం ప్రత్యేకంగా 1962పేరుతో వాహనాన్ని అందుబాటులోకి తేవడంతో సమస్యలు తొలగాయని ,ప్రస్తుతం ఇంటివద్దకే చేరుకుని మూగజీవాలకు ఉచితంగా వైద్యం అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంచార పశువైద్యశాలలు ఎంతో సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌కు గ్రామస్తుల తరుపున సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ జితేందర్,వైద్య సిబ్బంది ,రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావుకు వినతుల వెల్లువ

మిర్యాలగూడ రూరల్, మే 26 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అర్థిక, ఆరోగ్యశాఖమంత్రి తన్నీరు హరీష్‌రావుకు శుక్రవారం పట్టణంలోని జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిధిగా హాజరు కాగా నల్లగొండ జిల్లా మెప్మా అసోసియేషన్ తరుపున మెప్మా టిఎంసి, సిఓలు కలిసి మెప్మా ఉద్యోగులకు పే-స్కేలు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ మీ ఫైల్ పైన సంతకం అయిందని, తర్వలోనే తీపి కబురు అందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎంసి పి.బక్కయ్య, సిఓలు మామిడాల శ్రీనివాసాచారి, వెంకటేశ్వర్లు, కంపూటర్ ఆపరేటర్ సతీష్‌లున్నారు.

మంత్రికి వినతి: మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా హాస్పిటల్‌లో శుక్రవారం తెలంగాణ ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు తెలంగాణ ఆరోగ్యశ్రీ సిబ్బంది శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా పిహెచ్‌సిలో విధులు నిర్వహించిన ఆరోగ్యమిత్రులను తిరిగి మళ్లీ ఎంపిక చేసి లో నియమించాలని, ఆరోగ్యమిత్రులకు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లుగా క్యాడర్ కల్పించాలని, కనీస వేతనం రూ.28 వేలు అందించడంతో పాటు

టిఏ, డిఏ కల్పించాలని కోరారు. వినతిపత్రాన్ని అందజేసిన వారిలో శేఖర్, ఇందిరాణి, బషీర్, సుజాత, సుధాకర్, సాలయ్య, జుబేదా, సునీత, నాగరాజులున్నారు. అదే విధంగా పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు వార్డు కౌన్సిర్ అమృతం దుర్గనత్యంల అధ్వర్యంలో స్థలాలను క్రమబద్ధికరించాలని వినతిపత్రాన్ని అందజేశారు. స్పందించిన మంత్రులు ఎమ్మెల్యే భాస్కర్‌రావు చొరవతోన సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదే విధంగా విఓఎల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం విఓఎ మండల అధ్యక్షురాలు కప్పల లక్ష్మి ఆధ్వర్యంలో మంత్రి హరీష్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఆమె వెంట సంఘం ఉపాధ్యక్షులు మట్టపల్లి చంద్రశేఖర్‌గౌడ్, చంద్రకళ, భాణోతు జాన్, సుహాసిని, షారమ్మ, నాగమణి, సైద్మ, సుజాత, ధైద యశోదలున్నారు.

దశాబ్ద కాలం అవుతున్న మారని తెలంగాణ ప్రజల తలరాతలు

అప్పుల రాష్ట్రంగా మార్చినందుకా దశాబ్ది ఉత్సవాలు: ధైద రవీందర్

నకిరేకల్, మే26, ప్రభాతవార్త : నీళ్ళు నిధులు, నియామకాలలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని సహించలేక 1569 మంది బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణలో నీళ్ళు రాలే, నిధులు రాలే, నియామకాలు జరగలే అందుకే దశాబ్ది ఉత్సవాలు అని అన్నారు. 2014 నుంచి నకిరేకల్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదు విద్య, ఆరోగ్య, స్వయం ఉపాధి ఇలా ప్రతి రంగంలో నకిరేకల్ వెనకబాటుతనమే కానీ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా చేయాలని రాజు ఆజ్ఞ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో గెలిచి అభివృద్ధి పేరుతో పార్టీ మారి నకిరేకల్ నియోజకవర్గానికి ఏమి అభివృద్ధి చేసావో చెప్పి నకిరేకల్‌లో దశాబ్ది ఉత్సవాలు చిరుమర్తి లింగయ్య నిర్వహించాలన్నారు. నకిరేకల్ మున్సిపాలిటీ రోడ్ల విస్తరణ కోసం 27కోట్లు అప్పుచేసి నకిరేకల్‌ను అప్పుల కుప్పగా మార్చి దశాబ్ది ఉత్సవాలు చేస్తున్నావా అన్నారు. యువకులు బలిదానాలతో చలించి 3.8 కోట్ల తెలంగాణ ప్రజల అభీష్టం మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ఎవరిపాలైంది నా తెలంగాణ అన్ని అన్నారు. 16వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో రాష్ట్రాన్ని అప్పగిస్తే ఈ దశాబ్ది కాలంలో 5లక్షల కోట్ల అప్పుచేసి అప్పుల రాష్ట్రంగా మార్చినందుకా దశాబ్ది ఉత్సవాలు. 3.8కోట్ల తెలంగాణ ప్రజలపై ప్రతి తలపై 1,35,000 అప్పుచేసినందుకా, 2లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా అవి భర్తీ అయితే తమ తల రాతలు మారుతాయి అని ఎదరుచూస్తున్న నిరుద్యోగులను మోసం చేశారు. రైతులకు ఇచ్చే సబ్సిడీలు అన్ని ఎత్తి వేసి రైతు బంధు పేరుతో మోసం చేసి కేవలం మద్దతు ధర ఇస్తూ బోనస్ మరియు సబ్సిడీ ఎగగొడుతూ మోసం చేస్తున్నారు. ధళితులకు 3ఎకరాలు ఇవ్వకుండా మోసం

చేసి, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మళ్లింపు చేసి మోసం, దళిత బంధు పేరుతో మోసం చేశారు. రైతులకు రుణమాపీ చేయనందుకా, మహిళలకి పావలా రుణాలు ఇవ్వనందుకా తెలంగాణ ఏర్పాటు అయిన తర్వాత తమ తలరాతలు మారుతాయి అని ఆశించిన మనకు మిగిలింది కల్లబొల్లి మాటలు, మాయ మాటలు చెప్తూ వాళ్ళ కుటుంబాలు రాజభోగాలు అనుభవిస్తూ పేదలను, యువకులను, రైతులను అరిగోస పెట్టిస్తూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు చేసుకోవటం సిగ్గుచేటు అని బిఆర్ఎస్ ప్రభుత్వ పై కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ధైద రవీందర్ విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రస్ పార్టీ కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్, ధైద స్వప్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొబ్బలి నరసింహారెడ్డి, నామిరెడ్డి కృష్ణారెడ్డి, యండి యూసుఫ్, అబ్దుల్ మజీద్, చెనగోని రాజశేఖర్‌గౌడ్, నర్సింగ్ మహేష్ గౌడ్, వంటెపాక సతీష్, వంటెపాక నక్షత్, చెరుపల్లి సైదులు, నల్లగొండ మహేష్, పశుపతి, నల్లగొండ సాయి, పందిరి సతీష్, ప్రభు కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవంలో బిజెపి ఎజెండా

తిప్పర్తి మే26, ప్రభాతవార్త: పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవంలో బిజెపి రహస్య ఎజెండా డిసిసి అధికార ప్రతినిధి పాశం నరేష్‌రెడ్డి అన్నారు. తిప్పర్తి మండల కేంద్రంలోని ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వేలకోట్ల రూపాయలు వెచ్చించి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పార్లమెంట్ భవనాన్ని, రాజ్యాంగ పదవులలో వ్యవహరిస్తున్న రాష్ట్రపతి, లోక్ సభ స్పీకర్ కాకుండా, ప్రధాని మోడీచేత ప్రారంభించడం పట్ల రాజకీయ పార్టీలు, మేధావులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తించడం బిజెపి పార్టీ నైజం. దేశ యావత్తు ఎవరు ప్రారంభిస్తున్నారు అని చర్చిస్తున్నారు తప్ప 28.5.2023 నాడు ఎందుకు ప్రారంభిస్తున్నారో గుర్తించడం లేదు.. 28.5.1888నాడు దేశంలోని హిందూ చాందసవాదులు వీరుడు అనే పోగిడే, దామోదర్ సావర్కర్ జన్మదినము బ్రిటీష్ వారికి క్షమాపణ పత్రం రాసి ఇచ్చి స్వాతంత్ర సమర రంగం నుండి పారిపోయిన వ్యక్తి జన్మదినం రోజున ప్రారంభించడం నిజమైన స్వాతంత్ర్య యోధులను అవమానించడమే. 28మే కంటే ఒక రోజు ముందు 27మే నాడు భారత తొలి ప్రధాని, ఆధునిక భారత నిర్మాత పండిట్‌నెహ్రూ వర్థంతి రోజు బిజెపి వారి రహస్య అజెండా ఈ ఒక్క సంఘటనలోనే కాకుండా ప్రపంచ యావత్తు కరోనా బారిన పడి విలవిలలాడుతున్న సమయంలో ఏప్రిల్ నెలలో ఒక రోజు సాయంత్రం దేశ ప్రజలందరూ తమ ఇళ్ళలో కొవ్వత్తులు, మంగళహారతులు వెలిగించి చప్పట్లు మ్రోగించాలని ప్రధాని మోడీ పిలుపు నిచ్చారు. దేశం యావత్తు ప్రధాని మోడీ పిలుపు మేరకు కొవ్వత్తులు వెలిగించి చప్పట్లు మోగించారు. ప్రధాని మోడీ కొవ్వత్తులు వెలిగించి చప్పట్లు మ్రోగించాలని పిలుపు ఇచ్చిన రోజున సరిగ్గా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిన రోజు ఈ విధంగా భారత ప్రజలను మభ్యపెట్టి తమ పార్టీ మరియు నాయకుల ఉత్సవాలను జరిపించుకోవడం అనైతిక చర్య ప్రజాస్వామ్య రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇచ్చుకోవాల్సిన పరిస్థితి వస్తది. ఈ సమావేశంలో డిసిసి అధికార ప్రతినిధి పాశం నరేష్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదిమూలం ప్రశాంత్, వార్డు మెంబర్ సోమరాజు, బద్దం సైదులు, కొమ్ము వెంకన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

డబల్‌బెడ్ రూం ఇండ్ల ప్రారంభోత్సంలో

ఉద్రిక్తత

మోతె, మే 26, ప్రభాతవార్త: మోతె మండలంలోని విభళాపురం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన డబుల్‌బెడ్ రూం ఇండ్ల ఎంపికలో అధికార

పార్టీ నాయకులు అధికారులతో కుమ్మక్కై డబ్బులు తీసుకొని అనర్హులకు ఇండ్లు మంజూరు చేయించారని ఆరోపిస్తూ గ్రామంలో సీపీఎం పార్టీ సహకారంతో శుక్రవారం డబల్‌బెడ్ రూం ఇండ్ల వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. గత రెండు నెలల క్రితం రెవిన్యూ అధికారులు గ్రామంలో గ్రామ సభ నిర్వహించి అర్హులైన ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి ఆర్డిఓ, కలెక్టర్‌కు అబ్దిదారులు జాబితా పంపినారు. కలెక్టర్ పరిశీలన అనంతరం లబ్దిదారులను లాటరీ పద్ధతిలో ఆర్డిఓ కార్యాలయంలో ఎంపిక చేశారు. ఇంత వరకు బాగానే ఉంది స్థానిక టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎంపికైనా లబ్దిదారుల స్థానంలో కొంత మంది లబ్దిదారులను లిస్టులో నుంచి తొలగించి వారి స్థానంలో బీఆర్ఎస్ పార్టీ అనుచరులను లిస్టులో చేర్చారని తొలగించబడిన లబ్దిదారులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. విభళాపురం గ్రామంలో బీఆర్ఎస్ నాయకుల అండతో పోలీసులు పేదలపై సీపీఎం నాయకులు కార్యకర్తలపై దౌర్జన్యానికి పాల్పడుతూ సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులుపై, కార్యకర్తలపై మోతె ఎస్ఐ మహేష్ దాడిచేసి కార్యకర్తలను విసిరేశాడని, మహిళలు చూడకుండా మహిళలను నెట్టివేస్తూ భయభ్రాంతులకు గురిచేశాడని సీపీఎం పార్టీ కార్యవర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు మండల పార్టీ కార్యదర్శి ముల్కూరి గోపాల్‌రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆనధికారికంగా ఆనర్హులకు డబల్‌బెడ్ రూం లు మంజూరు చేయించి అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు.

ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని అలవర్చుకోవాలి

కొండమల్లేపల్లి, మే 26 ప్రభాతవార్త

దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎస్ఐ వీరబాబు అన్నారు. శుక్రవారం పట్టణంలోని సాగర్‌రోడ్డులో గల వాసవిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వూరె జనార్ధన్ మాట్లాడుతూ ఈనెల 30న ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వాసవి మాత దేవాలయం 12వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎస్ఐ వీరబాబు రాజేశ్వరి దంపతులను కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గౌరు వెంకటేశ్వర్లు, కామిశెట్టి పొండరయ్య, పాంపాటి శ్రీధర్; బూర్గు హరి, సోమ జగన్; దొడ్డి మధు తదితరులు పాల్గొన్నారు.

జెఎసి మండల నూతన కమిటీ ఎన్నిక

కొండమల్లేపల్లి, మే 26 ప్రభాతవార్త : జెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యజ్ఞ నారాయణ ఆదేశాల మేరకు కారోబార్ల సంఘం జిల్లా కోశాధికారి ఆధ్వర్యంలో శుక్రవారం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కోట్ల జగదీష్, ఉపాధ్యక్షులుగా గుండాల వెంకటయ్య, జర్పల రవినాయక్, ప్రధాన కార్యదర్శిగా పొట్ట లక్ష్మణ్, ట్రెజరర్‌గా చిలువేరు వెంకటయ్య, కార్యదర్శులుగా పొదిళ్ల అంజయ్య, మునగాల శంకర్, మహిళా కార్యదర్శులుగా వస్కుల అలివేలు, ఐతెపాక సాలమ్మ, సభ్యులుగా అందుగుల మధు, వస్కుల రవి, ఎండి మౌలానా, శ్రీను నాయక్, వెంకటయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రికార్డుల స్థాయిలో ధాన్యం కొనుగోలుః ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త మే 26ః

ప్రభుత్వం నాగార్జునసాగర్ నియోజకవర్గంలో గతం కంటే 5 రెట్లు ఎక్కువగా దిగుబడి వచ్చినా ఇప్పటి వరకు 1,27,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ అవిర్భా దశాబ్ద ఉత్సాహాల నిర్వమాణపై నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈరబీ సీజన్‌లో సాగర్ నియోజకవర్గంలో 1,50,000 మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా ఉన్నదని, గతంలో 37వే మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే దిగుబడి వచ్చిందన్నారు. అయినా ప్రభుత్వం రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని మరో వారం రోజుల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందన్నారు. ప్రతి పక్షాలు ధాన్యం కొనుగోలు విషయంలో అనవసర రాద్దాంతం చేయడాన్ని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటై పది సంవత్సరాలు అయినా సందర్భంగా జూన్ 2వ తేదీ నుంచ 22వరకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈఉత్సవాల్లో భాగంగా గత తొమ్మిది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవయాస, పారిశ్రామిక, సేవా, ఐటీ, విద్యుత్, స్త్రీ , శిశు, మహిళా సంక్షేమం, శాంతి భద్రతలు, గిరిజన అభివృద్ది తెలంగాన కలలు, సాహిత్యాము, తాగునీరు, చెరువులు, అయా రంగాలలో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించాలన్నారు. చివరి రోజు తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ముగించడం జరుగుతుందని, ఉత్సవాలలో ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విధిగా పాల్గోని

విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపాల్ చైర్మన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్లు జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, గుంటుక వెంకట్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, దూళిపాల రామచంద్రయ్య, కూరాకుల వెంకటేశ్వర్లు, రవినాయక్, పిడిగం నాగయ్య, తాటి సత్యపాల్, చెరుపల్లి ముత్యాలు, నల్లగొండ సుధాకర్, మెరుగు రామలింగయ్య, నల్లబోతు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, చాపల సైదులు, రావుల లింగయ్య, అన్వరుద్దీన్, సురభి రాంబాబు, రాజేష్‌నాయక్, దొరేపల్లి వెంకన్న, గుండాల రవి, ఉర్లగొండ వెంకటయ్య, ధర్మారెడ్డి, సుజాతపాండునాయక్, వెంకటాచారి, పోతుగంటి తిరుమల్, సైదాచారి, నగేస్, బందిలి సైదులు, రావిళ్ల చెన్నయ్య, గోపిశెట్టి చెన్నయ్య, గోపిశెట్టి సైదులు, రెడ్డిపల్లి జానకిరాములు, జంగాల లక్ష్మమ్మ, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ సమస్యలపై మంత్రి హరీష్‌రావును కలిసిన ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త మే 26ః

మిర్యాలగూడ నియోజకవర్గంలో పలు అభివృద్ది కార్యక్రమాలకు విచ్చేసిన రాష్ట్ర వైద్య అరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావును నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం కలిశారు. ఈసందర్భంగా నిడమనూరు మండలం తుమ్మడం గ్రామంలో వెల్త్ ఆఫ్ వెల్నెస్ సెంటర్, తిరుమలగిరి(సాగర్) మండల కేంద్రంలో ప్రాథమిక అరోగ్య కేంద్రం, రాజవరం గ్రామంలో పీహెచ్‌సీ సబ్ సెంటర్ ఏర్పాటు కొరకు నిదులు మంజూరు చేయాలని మంత్రి హరీష్‌రావుకు వినతి పత్రం అందజేశారు. అదే విధంగా గుర్రంపోడు మండల ప్రాథమిక అరోగ్య కేంద్రంలో పని చేస్తూ ఇతర ప్రాంతాలకు డిప్యూటేషన్‌పై వెళ్లిన 8 మంది వైద్య అరోగ్య సిబ్బంది యొక్క డిప్యూటేషన్ రద్దు చేయాలని కోరగా స్పందించిన మంత్రి హరీష్‌రావు డిప్యూటేషన్‌పై వెళ్లిన వారి యొక్క

డిప్యూటేషన్ వెంటనే రద్దు చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా అరోగ్య కేంద్రం, పీహెచ్‌సీల సెంటర్ల ఏర్పాటుకు నిదులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే భగత్ తెలిపారు.

ముగిసిన ఉపాధిహామి సామాజిక తనిఖీ గ్రామసభలు..

-27న మండల పరిషత్ కార్యలయంలో సామాజిక తనిఖీ ప్రజావేధిక

-కరోనా కారణంగా మూడేండ్లుగా జరుగని సామాజిక తనిఖీ

-మండలంలో చేపట్టిన రూ.౩౦ కోట్ల పనులపై నివేధిక

పెద్దఅడిశర్లపల్లి,మే 26,ప్రభాతవార్త:

మహాత్మగాంది జాతీయ ఉపాధిహామి పథకం క్రింద మండలంలోని 31 గ్రామపంచాయతీలో జరిగిన పనులకు సంబందించి శనివారం నాడు స్థానిక మండల ప్రజాపరిషత్ అభివృద్ది కార్యలయం ఆవరణలో 12 వ విడత సామాజిక తనిఖీ ప్రజావేధిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడీవో మోహన్‌రెడ్డి తెలిపారు.శుక్రవారం నాడు ఆయన మాట్లాడుతూ మండలంలోని 31 గ్రామపంచాయతీలో ఆగష్టు01.2019 నుండి మార్చి30,2023 వరకు మండలంలో జరిగిన 30 కోట్ల పనులకు సంబందించిన రికార్డులను స్వాదీనం చేసుకొని గ్రామాలలో సామాజిక బృందాలు తనిఖీ నిర్వహించారు,గ్రామాలలో సర్పంచుల అద్వర్యంలో మండలంలోని 31 గ్రామపంచాయతీలో గ్రామసభలు ఏర్పాటు చేసుకొని వాటివాటి వివరాలను చర్చించుకోవడం జరిగింది,అనంతరం మండల

స్థాయిలో ప్రజావేధిక సభలో సామాజిక తనిఖీ బృందాలు గ్రామాలవారీగా నివేధికలను ప్రజాప్రతినిధుల సమక్షంలో చదివి వినిపిస్తారు.కరోన కారణంగా మూడేండ్ల నుంచి సామాజిక తనిఖీలు నిర్వహించడంలేదు, ఈ నెల 27న మండల పరిషత్ కార్యలయంలో సామాజిక తనిఖీ ప్రజావేధికకు మండలంలోని ఉపాధిహామి కూలీలు,ప్రజాప్రతినిదులు అధిక సంఖ్యలో పాల్గోన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

వెంకంబావితండాలో ఉచిత వైద్య శిబిరం

సంస్థాన్‌నారాయణపురం, మే 26 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండలం వెంకంబావితండాలో కామినేని ఆస్పత్రి వారి సౌజన్యంతో గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచు పానుగోతు పాండురంగా నాయక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత మెగా వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చాంద్‌పాషా, ఉప సర్పంచు విజయలక్ష్మీ భాస్కర్, వార్డు సభ్యులు శ్రీను, రఘు, ఘాన్య, మోత్య, కో-ఆప్షన్ సభ్యులు, డా॥ప్రచేతన్, డా॥సౌమ్య, పిఆర్ఓ ఒంటెపాక సతీస్,

బండారు సాయిశంకర్, సురేష్ తదితరులున్నారు.

కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్, మే 26 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని 18వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్‌గూప్త అన్నారు. స్థానిక 18వ వార్డులో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డా॥చింతకింది కాంటాం రాజు, డా॥జయంత్, సూపర్‌వైజర్ సత్యనారాయణ, ఎఎన్ఎం పద్మ, శ్రీను, నాగరాజు, ఆశా వర్కర్లు చెన్నోజు సా ప్రతి, చంద్రకళ, అనిత, రేణుక, వార్డు అధికారులు సర్పెల్లి బుచ్చిరాములు, హమీద్ పాషా, స్థానికులు గుర్రం వెంకటేశం, కాసోజు లింగాచారి, దాచెపల్లి నాగభూషణం, శ్రీనివాస్‌రెడ్డి, కాసోజు మధు, నర్సింహా, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.

ప్రమాద మృతుల కుటుంబాలకు చల్లమల్ల ఆర్థిక సహాయం అందజేత

చౌటుప్పల్, మే 26 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని గ్రీన్ ఇండస్ట్రీయల్ పార్కులో గత ఫిబ్రవరి మాసంలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన డి.నాగారం గ్రామానికి చెందిన మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సమకూర్చిన రూ.లక్ష వేల చొప్పున నలుగురికి రూ.4 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున, రూ.2 లక్షలను శుక్రవారం మృతుల కుటుంబాలకు అందజేశారు. వారికి మనోధ్యైర్థం కల్పించి వారికి భవిష్యత్తులో అండగా ఉంటామన్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన పార్కులో స్థానిక రైతుల నుంచి భూములను తీసుకున్నారన్నారు. పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన పరిశ్రమల్లో స్థానిక యువతకు 70 శాతం ఉద్యోగాలు కల్పించాలన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఎల్లవేళ్లల అందుబాటులో ఉంటూ వారి యోగక్షేమాల్లో భాగస్వాములం అవుతామన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహా, మల్కాపురం నర్సింహా, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

బీబీనగర్, మే 26 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం రాయ రావుపేట గ్రామానికి చెందిన జట్టోజి బ్రహ్మచారి ఇటీవల మృతి చెందాడు. ఆ కుటుంబాన్ని శుక్రవారం ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ సందర్శించి పరామర్శించారు. ఆ కుటుంబానికి సమకూర్చిన రూ.10 వేలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచు బొర్రా సంతోష రమేష్ సమకూర్చిన రూ.5 వేలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ సర్పంచు బొర్రా గండయ్య, వార్డు సభ్యులు మంజుల జంగయ్య, ఆంజనేయ దేవస్థాన కమిటీ చైర్మన్ కోట్ల పెంటేష్‌గౌడ్, మాజీ టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఎరుకల దర్శన్‌గౌడ్, తిప్రబోయిన ఐలేష్, జట్టు బ్రహ్మచారి, చినాల మహేష్, బుర్ర సురేష్, ఎరుకల స్వామి తదితరులున్నారు.

దూపహాడ్ గ్రామంలో వెల్లివిరియనున్న భక్తి పారవాశ్యం

ప్రారంభోత్సవానికి సిద్ధమైన ఆలయాలు
గ్రామంలో నెలకొన్న పండుగ

పెన్‌పహాడ్, మే 26,

ప్రభాతవార్త: దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలని నమ్మిన హైందవ దర్మానికి ప్రతీతంగా దేవాలయాలు నిలిశాయి. అలాంటి సనాతన దర్మాన్ని నమ్మిన వ్యక్తి ఆగ్రమ ప్రజలు దాతల సహాయ సహకారలతో తన ఏండ్లనాటి కళను నెరవేర్చేందుకు ఆలయాలను నిర్మించేందుకు 11/12/2020 న శంకుస్థాపన చేసి గ్రామంలో ప్రశాంతత నెలకొల్పందుకు సుమారు కోటి 50 లక్షల వ్యయంతో ఆలయాల నిర్మాణ కర్తగా గ్రామ సర్పంచిగా బిట్టు నాగేశ్వరరావు, దాతల సహాకారంతో చేపట్టిన శ్రీ సీతారామచంద్ర స్వామి దుర్గా మహేశ్వర దేవస్థానం ప్రారంబానికి సిద్ధమైందని దీంతో దూపహాడ్ గ్రామంలో భక్తి పారావవ్యం వెల్లి విరియనుంది ఎందరో దాతల సహాకారంతో నిర్మించిన దేవాలయాల్లో శ్రీ సీత, లక్ష్మణ, హనుమాత్, దుర్గా మహేశ్వర, జీవద్వాజ, విమాన శిఖర, ద్వారా పాలక, చండా, ప్రచాండ, చండి ప్రచండి, సింహా, నందీశ్వర్, నవగ్రహా, పరివార సహిత, శ్రీ కోదండ రామచంద్రస్వామి విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాలు ఈ నెల 30 నుండి వచ్చే నెల 1వ తేదీ వరకు వేద పండితులు శ్రీమాన్ బొర్రా వాసుదేవచార్యులు, బ్రహ్మశ్రీ ఇరువంటి రామయ్య శర్మ, బ్రహ్మశ్రీ ఇరువంటి సత్యనారాయణ శర్మ, ఇరువంటి హరిప్రసాద్ శర్మ, ఇటువంటి నరేందర్ శర్మ చేతుల మీదుగా నిర్వహించనున్నారు. గ్రామస్థులు ఈ మహోత్సవాలకు ఇండ్లను శుద్ది చేసుకొంని రంగులు, సున్నాలు వేసుకొని బందువులు, మిత్రులను ఆహ్వానించి ఆడపడుచులకు మహిళలకు నూతన వస్త్రాలు అందించనున్నారు. దీంతో ఇప్పటి నుండే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ మహోత్సవాలకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, స్థానిక శాసనసబ్యులు గుంటకండ్ల జగదీస్‌రెడ్డి విచేయనున్నట్లు సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు తెలిపారు. అదేవిధంగా మంత్రి సహాకారంతో జూన్ 1న మహా అన్నసంతర్పణ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాలకు భక్తులు బందువులు మిత్రులు అదిక సంఖ్యలో తరలిరానుండగా భక్తులకు అన్ని సౌకార్యలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

ఏండ్ల నాటి కళ నేరవేరింది: సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు

గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దుర్గమహేశ్వర దేవాలయం నిర్మించాలని తన ఏండ్ల నాటి కళని ఆలయ నిర్మాణ కర్త, సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు అన్నారు. ఆలయాల నిర్మాణానికి చేయాతను అందించిన దాతలు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

పార్టీవ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు

హాలియా, ప్రభాతవార్త మే 26:

అనుముల మండల పేరూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ అజ్గర్ కుమారుడు బాష అనారోగ్యంతో మృతి చెందడంతో పార్థీవ దేహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. అయన వెంట జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, మజహర్ మొయినుద్దీన్, రామలింగయ్య, గౌస్, నకిరేకంటి సైదులు, జానీపాషా, ఏసు, మదర్, అజ్జు, ఖదీరన్, మొగల్‌సాబ్, సలీం, గని, సెన్సు, మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అకర్షితులై పార్టీలోకి వలసలుః ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త మే 26:

బీఆర్‌ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నారని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నరు. శుక్రవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో త్రిపురారం మండలం అంజనపల్లి గ్రామానికి చెందిన సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీ పీడి బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం అనేక సంక్షేమ పథకాలతో అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ చైర్మన్లు మర్ల చంద్రారెడ్డి, జవ్వాజి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ దూళిపాల రామచంద్రయ్య, యడవల్లి మహేందర్‌రెడ్డి, కూరాకుల వెంకటేశ్వర్లు, గజ్జల ధర్మారెడ్డి, వెంకటాచారి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

ఆత్మకూర్ఎస్, మే 26, ప్రభాతవార్త:

ఈ నెల 28న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సీతారామ పంక్షన్ హాల్ జరిగే సీపీఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సబ్యులు మట్టిపెల్లి సైదులు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆత్మకూర్ఎస్ మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేయలేదని విమర్శించారు. దేశంలో ఐక్యంగా ఉన్న హిందూ, ముస్లిం మధ్య వైశ్యామ్యాలను సృష్టిస్తూ ఐక్యతను దెబ్బతీస్తుందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన అనేక హామీలను నేటికీ అమలు చేయడలేదని కేసీఆర్ వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ది చెప్పడం ఖాయమన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్య, దళితులకు దళిత బందు, దళిత, గిరిజలకు మూడెకరాల సాగుభూమి, పేదలకు డబల్‌బెడ్ రూం ఇండ్లు, నిరుద్యోగ యువతకు ఉద్యోగం, రైతుల రుణమాపీ హామీలు నేటిని అమలుకు నోచుకోలేదన్నారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించాలని లేనియెడల ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి అవిరే అప్పయ్య, మండల కమిటీ సభ్యులు సానబోయి ఉపేందర్, నూకల గిరి ప్రసాద్‌రెడ్డి, యాతాకుల మల్లయ్య, రాచకొండ సైదులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

మిర్యాలగూడ క్రైం, మే 26 ప్రభాతవార్త

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు శుక్రవారం మిర్యాలగూడకు వచ్చిన మంత్రుల పర్యటనను అడ్డగిస్తామన్న కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తూగా అరెస్ట్ చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డితో సహా మరి కొందరు కాంగ్రెస్ నాయకులను తెల్లవారుజామున అరెస్ట్ చేసి వాడపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీసుల చర్యను కాంగ్రెస్ నాయకులు ఖండించారు. అబద్దపు హామీలతో ప్రజలను మోగిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం తీరు సరైంది కాదన్నారు. ప్రభుత్వ మోస పూరిత విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతామన్నారు. అదే విధంగా మంత్రుల పర్యటనను అడ్డుకుంటామని కాంగ్రెస్ నాయకులను మిర్యాలగూడ రూరల్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలగాని వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతూ 2017లో మంత్రులు పర్యటించి శంకుస్థాపనలు చేశారని కానీ ఇప్పటి వరకు పనులు ప్రారంభించలేదని, తిరిగి మళ్లీ శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాల పేరుతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని ఆరోపించారు. అరెస్ట్ అయిన వారిలో ఉపసర్పంచ్ నాగరాజు, నాయకులు అవుల దేవేందర్‌రెడ్డి, జంగిలి లింగయ్యయాదవ్, గుండు నరేందర్, నూకపంగ శ్రీనివాస్‌లున్నారు.

భట్టుగూడెంలో కంటి వెలుగు శిభిరం

బీబీనగర్, మే 26 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం భట్టుగూడెంల గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత కంటి వెలుగు శిభిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు గోరుకంటి బాలచందర్, సర్పంచు గగ్గెళ్లపల్లి మాధవి పురుషోత్తం, వైద్యాధికారి డా॥యాదగిరి, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, తదితరులున్నారు.

విద్యుత్ లోవోల్టేజీ సమస్యలు లేకుండా చూడాలిః ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త మే 26:

నాగార్జునసాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా విద్యుత్ లోవోల్టేజీ సమస్యలు లేకుండా చూడాలని విద్యుత్ ఉన్నతాధికారులకు ఎమ్మెల్యే భగత్ ఆదేశించారు. శుక్రవారం హాలియా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని విద్యుత్ ఉన్నత స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడ లోవోల్టేజీ సమస్యలు లేకుండా అదనపు సర్వీస్ లైన్స్‌లను ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్‌కు ఎలాంటి అంతరాయం లేకుండా సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో డీఈ వెంకటేశ్వర్లు, ఏఈలు రవీందర్‌రెడ్డి, బాలు, సత్యనారాయణ, దానయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పరీక్ష ప్యాడ్లు, నోట్ పుస్తకాల పంపిణీ

తిరుమలగిరి సాగర్, మే 21, ప్రభాతవార్త:

ఇటాని ట్రస్ట్ అధ్వర్యంలో చిన్నారులకు పరీక్ష ప్యాడ్లు, నోట్ పుస్తకాలు, వాటర్ బాటిల్, టిఫిన్ బాక్స్‌లు పంపిణీ చేశారు. శుక్రవారం తిరుమలగిరి సాగర్ మండలం సుంకిశాలతండాలో ఇటాని ట్రస్ట్ అధ్వర్యంలో నర్సరీ నుంచి పదో తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థులకు వేసవి కాలంలో చిల్డ్రన్ అండ్ యూత్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు అటపాటలు, చదువు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించి వారి మానసిక స్థితిని మెరుగు పరచడానికి చదువు పట్ల అసక్తి కలిగి ఉండాలని పిల్లలకు బోధించారు. పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను పెంపొందించడానికి, పోటీతత్వం పెంచడానికి అటల పోటీలు, పాటల కార్యక్రమం నిర్వహించారు. పిల్లలు భవిష్యత్‌లో చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉండడానికి వారికి మంచి అలవాట్లను నేర్పించారు. కార్యక్రమంలో

పాల్గొన్న 120 మంది పిల్లలకు వాటర్ బాటిల్స్, టిఫిన్ బాక్స్, పరీక్ష ప్యాడు, పెన్నులు, పుస్తకాలు బహుమతులుగా కమిటీ నిర్వాహకులు ఇటాని ట్రస్టు స్వచ్ఛంద సంస్థ వారు అందజేశారు. కార్యక్రమంలో కె. మోతీలాల్‌నాయక్, నాయకులు రమావత్ లాలునాయక్, లోకానాయక్, అన్నానాయక్ తదితరులు ఉన్నారు.

రైతులకు అవగాహన శిక్షణ

పెన్‌పహాడ్, మే 26, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని రైతులకు, డీలర్లకు విత్తనాలు ఎరువులపై శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి క్రిష్ణ సందీప్ మాట్లాడుతూ వానాకాలం 2023 సీజన్‌కు గాను మండలంలోని రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు సరఫరా చేయుట కొరకు సమావేశం నిర్వహించడం జరిగిందని విత్తన, ఎరువులు దుకాణాలలో విత్తన ఎరువులు నిల్వలు గురించి సమీక్షించి జిల్లాలో ఈ వానాకాలం 2023 పంటలకు సరిపడా అన్ని విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉంచేవిధంగా తగు చర్యలు తీసుకోవాలసిందిగా సూచించనైనదని తెలిపారు. టాస్క్‌ఫోర్స్ టీమ్ ద్వారా అన్ని విత్తన,

ఎరువుల, పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆమనగంటి శేషగిరిరావు, ఎస్ఐ బత్తిని శ్రీకాంత్‌గౌడ్, ఎఈఓ సంధ్య, రైతులు డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు తపాలశాఖ గుడ్‌న్యూస్

పెన్‌పహాడ్, మే 26, ప్రభాతవార్త:

తమ వేతనాలు తీసుకునేందుకు నానా ఇబ్బందులు పడే మహాత్మా గాంధీ ఉపాధి హామీ కూలీలకు తెలంగాణ తపాల శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఉండే ఉపాధి హామీ కూలీలకు బ్యాంకు ఖాతాలు లేకపోవడంతో వేతనాలు తీసుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో తపాలశాఖ వారి ఇ క్కట్లను తొలగించేందుకు న డుంబిగించింది. ఇంటి వద్ద, పనిచేసే చోటనే వేతనాలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టింది. ఈ మేరకు సూర్యాపేట డివిజన్ పోస్టల్ సూపరిండెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో రాష్ట్రంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో వ్యవసాయ కార్యకలాపాలు బాగా తగ్గిపోయి ఉపాదిహామీ పనులకు ప్రాదాన్యత పెరిగిందని, అయితే ఉపాది హామీ కూలీలు చేసిన పనివేతనాలు తీసుకునేందుకు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారికోసం చక్కటి అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ఇందుకోసం డివిజన్‌లో 347 పోస్టాపీసులు ఉన్నాయని, ఉపాది హామీ కూలీలకు ఉపయోగపడే సేవింగ్, ఐపీపీబీ ఖాతాలు తెరుచుటకు అన్ని పోస్టాపీసులో తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఈ పోస్టల్ ఖాతాలు తీసుకుంటే ఇంటి వద్ద, పనిచేసే చోట్లనే వేతనాలు తీసుకోవచ్చునని ఈ సౌకర్యాన్ని, అవకాశాన్ని ఉపాది కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సూపరిండెంట్ ఆ ప్రకటనలో కోరారు.

చింతపల్లి మండలవాసికి డాక్టరేట్

చింతపల్లి,26మే,ప్రభాతవార్త:

చింతపల్లి మండల పరిధి నసర్లపల్లి గ్రామానికి చెందిన శిరసనగండ్ల శంకర్ ఉస్మానియా విశ్వవిద్యాలయంనుండి పిహెచ్‌డి పట్టా అందుకున్నారు. వృక్షశాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ నిర్మలా బాబురావు పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకుగాను పిహెచ్‌డి పట్టా అందుకున్నట్లు శంకర్ తెలిపారు.నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి డాక్టరేట్ పొందిన మట్టిలో మాణిక్యం శిరసనగండ్ల శంకర్‌ను గ్రామ ప్రజలు ప్రశంసలతో అభినందించారు. తన పరిశోధనకు సహకరించిన కుటుంబ సభ్యులకు, మిత్రులకు, క్రాంతి డిగ్రీ, జూనియర్ కళాశాల యాజమాన్యానికి ఈ సందర్భంగా శంకర్ కృతజ్ఞతలు తెలిపారు..

మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతికి ఆహ్వాన పత్రిక అందజేత

మోతె, మే 26, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కర్కాయగూడెం గ్రామంలో 4, 5, 6 తేదీలలో శ్రీ కంఠమహేశ్వరస్వామి సూరమాంబ దేవి కళ్యాణ మహోత్సవంకు హాజరుకావాలని దేవగౌడ సంఘం సబ్యులు మాజీ ఎమ్మెల్యేకు ఉత్తమ్ పద్మావతికి ఆహ్వాన పత్రిక అందజేశారు. మాజీ ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉపసర్పంచ్ కటికం బాలకృష్ణ, నూకల అజిత్‌రెడ్డి, కొండూరు సత్యం, కటికం రాములు, అంబాల వీరస్వామి, కటికం వెంకన్న, దుశర్ల మహేష్, దుశర్ల ఉపేందర్ తదతరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

చింతపల్లి,26మే,ప్రభాతవార్త:

చింతపల్లి గ్రామానికి చెందిన మహ్మద్ లతీఫ్ భార్య రోకియా కూతురి వివాహానికి చింతపల్లి మండల జెడ్పీటిసి , నల్లగొండ జిల్లా స్త్రీశిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటి చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహ్మద్ ఖలేద్,ఫయాజ్, అసిఫ్, నయీమ్, ఉప్పల యాదయ్య,మధు, గుననుకుల రమేష్, నల్ల శంకర్, వింజమూరు గ్రామ సర్పంచ్ దండేటికార్ లిలతాబాయ్ మోహన్ ,ఆరెకంటి మురళి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పంచాయితీ అధికారి ఆకస్మికంగా తనిఖీ

పెన్‌పహాడ్, మే 26, ప్రభాతవార్త:

మండల పరిధిలోని అనంతారం గ్రామాన్ని జిల్లా పంచాయితీ అధికారి యాదయ్య శుక్రవారం ఆకస్మికంగా తనికీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని అవెన్యూ ప్లాంటేషన్‌ను గ్రీన్ ఫ్రైడేను పురస్కరించుకొని వాటర్ రింగ్ చేయించడం పరిశీలించడం జరిగింది. అనంతరం నర్సరీని సందర్శించి నర్సరీలో ఎపుగా పెరిగిన మొక్కలను పరిశీలించడం జరిగింది. స్మశాన వాటికలోనూ, పల్లె ప్రకృతి వనంలోనూ పెంచిన మొక్కల వల్ల పచ్చదనం పెరిగిందని తెలిపారు. కంపోస్ట్ షెడ్స్ పరిశీలించి తడిపొడి చెత్త ద్వారా కంపోస్టు తయారు చేసి మొక్కలకు ఉపయోగించాలని పొండి చెత్త అమ్మడం ద్వారా గ్రామపంచాయితీకి ఆదాయం పొందాలని సూచించారు. గ్రామంలో రోజువారిగా పారిశుద్య కార్యక్రమాలు నిరంతరం జరగాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో

ఎంపీఓడి నరేష్, ఏపీఓ రవి, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠ్యపుస్తకాల పంపిణి

చింతపల్లి,26మే,ప్రభాతవార్త:

ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని చింతపల్లి మండల ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని విద్యావనరుల కేంద్ర కార్యాలయం వద్ద ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణి కార్యక్రమం ఎంపిపి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింతపల్లి మండల జెడ్పీటిసి ,నల్లగొండ జిల్లా స్త్రీశిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటి చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి హాజరై ప్రధానోపాధ్యాయులకు పాఠ్యపుస్తకాలు పంపిణి చేశారు.ఈ సందర్భంగా జెడ్‌పిటిసి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ విద్యారంగ రక్షణకు శ్రీకారం చుట్టిందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ,బిసి.ఎస్టీ, మైనార్టీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి పేద మద్యతరగతి వర్గాల పిల్లలకు ఉచింతంగా కార్పోరేట్ స్థాయి విద్యను అందిస్తుందన్నారు. గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో విశాలాక్ష్మి, ఎంఈవో గురువారావు, ఎంపిడివో రాజు, ప్రధానోపాధ్యాయులు ,తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటా

త్రిపురారం,26మే,ప్రభాతవార్త:

త్రిపురారం మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన గోగుల ముత్తమ్మ ఇటీవల మరణించారు.విషయాన్ని గ్రామ సభ్యుడు నర్సింగ్ సతీష్ ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ బాధిత కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. స్థానిక సర్పంచ్ జొన్నలగడ్డ రమేష్ రెడ్డితో కలిసి మృతురాలి కుటుంబ సభ్యులకు వంద కెజిల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నర్సింగ్ నాగరాజు, కడియం సైదులు, రాజుయాదవ్, వల రాజ్, సుందర్, మహేష్, తదితరులు ఉన్నారు.

విఫ్ సునీత, ఎన్ డీసీసీబీ డైరెక్టర్ మహేందర్‌రెడ్డి దంపతులకు సీఎం కేసిఆర్

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఇంటింటా చేరుతున్నారు ... బీఆర్ఎస్ పార్టీని ఆలేరు కంచుకోటగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు .. సమన్వయంతో పనిచేసుకుంటూ ముందుకు వెళ్లండి .. నా ఆశీస్సులు ఎప్పటికి ఉంటాయంటూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రభుత్వ విఫ్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత, ఎన్ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి దంపతులను అభినందించారు. శుక్రవారం హైద్రాబాద్‌లోని ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసిఆర్‌ను గొంగిడి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యాదాద్రి లడ్డూ ప్రసాదం అందజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న తీరును సీఎం ప్రత్యేకంగా గుర్తు చేసి ప్రశంసించారు. పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట పట్టణం నుండి అనుబంధ పాత గుట్ట ఆలయానికి రెండు లైన్‌ల రోడ్డుకు నిధులు కేటాయించాలని, ఆలేరు నియోజకవర్గంలో బీటీ రోడ్ల కోసం, మైనార్టీల

కోరిక మేరకు కొన్ని కబ్రస్తన్, పీర్ల కొట్టాల కోసం నిధులు మంజూరు చేయాలని విఫ్ సునీత సీఎం కేసిఆర్‌ను విజ్ఞప్తి చేయగా ఆయన సానుకూలంగా స్పందించారు. నష్టాల్లో ఉన్న నల్లగొండ డీసీసీబీని అతి స్వల్పకాలంలోనే లాభాల బాటలోకి తీసుకు వచ్చావు .. గుడ్ జాబ్ మహేందర్‌రెడ్డి (ఎన్ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి) అంటూ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. రైతులకు సేవ చేసే భాగ్యం కలగడం గొప్ప అదృష్టంగా భావించాలని ముఖ్యమంత్రి అన్నారు.

లారీల కొరత నివారించి, ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి

మోత్కూరు, ప్రభాతవార్త ::

పాలడుగు ఐకేపీ సెంటర్‌లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కోరుతూ కాంగ్రెస్, సీపీయం, బీఎస్పీ, బిజేపీ, అఖిలపక్షం ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. పాలడుగు ఐకేపీ కేంద్రంలో ధాన్యం కొనుగోలు కోసం దాదాపు 140 మంది రైతులు ధాన్యం రాశులు పోయగా ఇప్పటి వరకు కేవలం 40 మంది రైతుల వద్ద మాత్రమే కొనుగోలు చేశారని, కాంటా వేసిన బస్తాలు దాదాపు 4వేలు, లారీలు రాక నిల్వ ఉన్నాయని, ఇప్పటికే 40 కేజీల బస్తాకు రూ.2ల చొప్పున లారీలకు రైతులు ఇస్తున్నప్పటికి ఒస్తా ఒక్కంటికి రూ.5లు ఇస్తేనే లారీలు పంపిస్తామనడంతో లారీలు రాక, కొనుగోలు నిలిచిపోయాయని, అకాల వర్షాలతో ధాన్యం నడిసి మొలకెత్తి, రైతులు నష్టపోగా, వ్యవసాయ అధికారులు ధాన్యాన్ని పరిశీలించి గ్రేడ్ ఏగా గుర్తించినా మిల్లు వద్దకు వెళ్ళగానే గ్రేడ్ బీగా మార్చి తరుగు పేరుతో బస్తాకు కేజీ, రెండు కేజీల చొప్పున కటింగ్‌లు చేయడంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వం తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకు ప్రతి చివరి రింజ వరకు కొనుగోలు చేస్తామని చెబుతున్నా ప్రభుత్వం ఆచరణలో అమలు చేయకపోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లారీలను పంపి, రైతులపై ఎలాంటి భారాలు వేయకుండా మొత్తం ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అదికారులు వచ్చి హామీ ఇస్తేనే ధర్నా విరమిస్తామని కూర్చోగా, తహసిల్దార్

హామీ ఇచ్చారు. అనంతరం ఎస్సై అధికారులతో మాట్లాడి వెంటనే కొనుగోలు చేపిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య, ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్, సీపీయం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్తమ్మ, పిట్టల చంద్రయ్య, చింతకింది సోమయ్య, వడ్డేపల్లి లక్ష్మణ్, కొంపల్లి గంగయ్య, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య, అంతటి వెంకటయ్య, బద్ధం సత్తిరెడ్డి, వల్లపు సైదులు, జెల్ల నాందేవ్, పబ్బు మహేష్, బీఎస్పీ తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ కొంగరి బాలరాజు, కొంపల్లి రాజు, కోసన మచ్చాగిరి, బీజేపీ నాయకులు గూడే మధుసూదన్, కొంపల్లి గణేష్, బరిగెల శేఖర్, బొడిగే కంట్లమ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరమైన ఐస్‌క్రీమ్ తయారీ యూనిట్‌పై ఎస్‌వోటీ దాడులు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదగిరిగుట్టలోని అపరిశుభ్రమైన, ప్రమాదకరమైన ఐస్‌క్రీం తయారీ యూనిట్‌పై విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం భువనగిరి ఎస్‌వోటీ బృందం ఐస్‌క్రీం తయారీ యూనిట్‌పై దాడి చేసి అందులో అక్రమంగా ఐస్‌క్రీంలను తయారు చేస్తున్న వారిని పట్టుకున్నారు. నిర్వహకులు యాదగిరిగుట్ట, యాదగిరిపల్లిలోని ఎస్సీ కాలనీలో గల

పాపట్ల కృష్ణకు చెందిన ఐస్ ఫ్యాక్టరీలో 4ఎల్ ఐస్ క్రీం కవర్లు -150, చాకోబార్ ఐస్ క్రీం కవర్‌లు -500, రుచికరమైన కుల్ఫీ కవర్లు -60, ఐస్ క్రీం కప్పులు -8వేలు, సీఈసీ ఐస్ క్రీం ప్లేవర్ లిక్విడ్ బాటిల్స్ -02.ఐఐఎఫ్ ఐస్ క్రీం ప్లేవర్స్ లిక్విడ్ బాటిల్ -1ని స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేశారు.

బెల్లి లలితకు యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘననివాళి

మోత్కూరు, ప్రభాతవార్త :

బెల్లి లలిత వర్ధంతిని యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం జిల్లా నాయకులు బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జంగ శ్రీను మాట్లాడుతూ .. తెలంగాణ ఉద్యమం కోసం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ కోసం బెల్లి లలిత యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉద్యమకారిణిగా తన వంతు పాత్ర పోషించిందని, ఆమె ధైర్యసాహసాలతో మహిళలకు ఆదర్శంగా నిలిచిందని జంగ శ్రీను అన్నారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పురుగుల మల్లయ్య, మున్సిపల్ కౌన్సిలర్ సభ్యులు పురుగుల వెంకన్న, జంగా వెంకట్‌నర్సు, జంగా నాగరాజు, అవిశెట్టి నాగరాజు, చిర్రా కొమురయ్య, శ్రీరామ్, మురళి, జంగా సతీష్, వడకాల యాదగిరి, పురుగుల లింగయ్య, పురుగుల నరసింహా, పురుగుల యాదగిరి, పురుగుల నాగరాజు, నల్ల మధు, జంగా నరేష్, దండేబోయిన నరేష్, తోట్ల నవీన్, పురుగుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

జలాల్‌పూర్ అభివృద్ధి పనులను వీడియోలో చిత్రీకరించిన ఎస్ఆర్‌డీఎస్ బృందం

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

భూధాన్‌పోచంపల్లి మండలంలో జలాల్‌పూర్ గ్రామపంచాయతీ నందు పల్లె ప్రకృతి వనం, ఓపెన్ జిమ్, తెలంగాణ క్రీడా ప్రాంగణం పిల్లాయిపల్లి గ్రామపంచాయతీ నందు వైకుంఠదామం, డంపింగ్ షెడ్ తదితర పల్లె ప్రగతి పనులను కమీషనర్ పంచాయతీ రాజ్ హైద్రాబాద్ కార్యాలయం నుండి మెంబర్ సెక్రటరి (ఎస్ఆర్‌డీఎస్ ఆధ్వర్యంలో వచ్చిన బృందం వీడియో చిత్రీకరించారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి.నాగిరెడనఇడ, జిల్లా పంచాయతీ అదికారి ఆర్.సునంద, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.బాలశంకర్, మండల పంచాయతీ అధికారి ఎం.డీ.మజీద్, ఉపాధి హామీ ఏపీవో, టీఏస్ పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల తనిఖీ

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

మండలంలోని రహీంఖాన్‌పేట, తిమ్మాపురం, గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం ఎంపీడీవో బీ.యాదగిరి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. వ్యవసాయ దృష్ట్యా కూలీల కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ సందర్భంగా కూలీలతో ఆయన ముచ్చటించారు. హాజరు శాతాన్ని పరిశీలించారు. భూమి అభివృద్ధి పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఏపీవో బీ.రమేష్, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఉన్నారు.

ధాన్యాన్ని కోతలు లేకుండా కొనుగోలు చేయాలి -సీపీఐ

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

వరి ధాన్యాన్ని కోతలు లేకుండా కొనుగోలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి గోడల్ల భూషన్ అన్నారు. శుక్రవారం జరిగిన సీపీఐ ముఖ్యకార్యకర్తల సమావేశంలో భూషణ్ హాజరై మాట్లాడుతూ .. తడిసిన మొలకెత్తిన రంగు మారిన ధాన్యాన్ని ఏ గ్రేడ్ కింద రైతులకు ధర చెల్లించాలని, రైస్ మిల్లుల వద్ద ఉన్న వేబ్రిడ్జిలు సరిగ్గా లేవని, వేంటనే తూనికలు కోలతల శాఖ అధికారులు వెంటనే సందర్శించి వేబ్రిడ్జిలను సరిచేయాలని కోరారు. రైతులకు రూ.1లక్ష వరకు రుణమాఫీని వెంటనే చేయాలని, ఎరువుల షాపులలో నకిలి ఎరువులు నాసిరకం వరి విత్తనాలు, నాసిరకం పత్తి విత్తనాలు విక్రయించకుండా వ్యవసాయ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో సీపీఐ పోచంపల్లి మండల సమితి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గీతపని సంఘం ప్రధాన కార్యదర్శి పబ్బు యాదయ్య, సీపీఐ మండల మాజీ కార్యదర్శి భీమగోని నర్సింహా, మండల సహాయ కార్యదర్శి ముసునూరి రాములు, రైతు సంఘం అధ్యక్షులు సూర్కంటి సాయిరెడ్డి, పోచంపల్లి పట్టణ కార్యదర్శి మిర్యాల కృష్ణమూర్తి, వడ్డేపల్లి యాదగిరి, కొమ్ముబాక నర్సింహా, కంసాని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కుప్పకూలిన సాహితీ శిఖరం కాచరాజు జయప్రకాష్

భువనగిరి ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి కవి సాహితీవత్త కాచరాజు జయప్రకాష్‌రావు(76) గురువారం రాత్రి అనారోగ్య కారణంగా గుండెపోటుతో మరణించారు. యాదాద్రి భువనగిరి జిల్లా బ్రాహ్మణ సంఘం నాయకుడుగా సకల జనులకు ఆప్తుడుగా భువనగిరి పట్టణంలో వివిధ సంఘానికి సాహితీ లోకానికి తీరనిలోటు అని పలువురు వ్యాఖ్యానించారు. ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఆయన మరణ వార్త తెలియగానే ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు ఆయన స్వగృహానికి వెళ్లి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చందుపట్ల వెంకటేశ్వరరావు, టిపిసిసి ప్రధాన కార్యేదర్శి పోతన ప్రమోద్‌కుమార్, బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు, తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు దేవులపల్లి రంగారావు, రంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు మంత్రి సునీల్, అశోక్‌కుమార్, బండారు రాంప్రసాద్, ఉపాధ్యాయ సంఘ నాయకులు చంద్రమోహన్, వీరారెడ్డి సంజీవరెడ్డి, లక్ష్మణాచారి, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

బెల్లి లలిత జయంతి, వర్ధంతిని ర్రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

మోత్కూరు, ప్రభాతవార్త :

పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించిన తెలంగాణ గాన కోకిల, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ ఉద్యమకారిణి బెల్లి లలిత జయంతి, వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శుక్రవారం బెల్లి లలిత 24వ వర్ధంతి సందర్భంగా మోత్కూరులో మహాత్మ జ్యోతిరావుపూలే చౌరస్తా వద్ద ఆమె చిత్రపటానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ .. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలకు నీళ్ళు, నిధులు, ఉద్యోగులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల కష్టాలను చలించి ఉద్యమమే ఊపిరిగా తన ఆట పాటలతో కాలుకు గజ్జెకట్టి తెలంగాణ ప్రజలను చైతన్య పరిచేందుకు శతవిధాలుగా కృషి చేసిందన్నారు. తెలంగాణ ఉద్యమకారులు భువనగిరిలో నిర్వహించిన దగాపడ్డ తెలంగాణ సభను లలితక్క కీలకపాత్ర

పోషించి విజయవంతం చేసిందన్నారు. ఆమె విగ్రహాన్ని హైద్రాబాద్‌లో ట్యాంకు బాండ్ ఏర్పాటు చేయాలని శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లి లలిత కుమారుడు శ్రీరామ్ మురళి, చిన్నపడిశాల మాజీ సర్పంచ్ దబ్బేటి నర్సయ్య, బీసీ సంఘం నాయకులు బయ్యని రాజు, లెంకల వేణు, మామిడాల యాకేష్, నల్లకుమార్, బత్తిని ప్రభాకర్, కురిమిళ్ల రాములు, మొరిగాల సురేష్, హరీష్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలపై రైతులు అప్రమత్తమంగా ఉండాలి

అడ్డగూడూరు, ప్రభాతవార్త :

మండలంలోని ధర్మారం గ్రామంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాజీ గిడ్డంగుల కార్పొరేషన్ సంస్థ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మందుల సామేలు పాల్గొని మాట్లాడుతూ .. వ్యవసాయ రబీ సీజన్‌లో రైతులు నకిలీ విత్తనాలతో మోసాలకు గురి కావద్దని, నాణ్యమైన విత్తనాలను ఎంచుకుని వ్యవసాయంలో రాణించాలని రైతులను కోరారు. నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సూచనలు తీసుకుంటూ రైతాంగం అడుగులు వేయాలని సూచించారు. మండలం, జిల్లా వ్యాప్తంగా ఎరువుల విత్తనాల దుకాణాలపై వ్యవసాయ అధికారులు దాడులు నిర్వహించి నకిలీ విత్తనాల అమ్మకం దారులపై సోదాలు నిర్వహించి కేసులు నమోదు చేస్తూ రైతులకు అందదండగా ఉండాలని కోరారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచన మేరకే విత్తనాలు, ఎరువుల వినియోగం చేయాలని తెలిపారు. ధర్మారం బిక్కేరు వాగుపై నిర్మిస్తున్న చెక్ డ్యాం త్వరిత గతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు అంతర్గతంగా భూగర్భజలాలు అందేలా చర్యలు చేపట్టాలని

కోరారు. మండలంలోని చౌళ్ళరామారం గ్రామ సమీపంలో 15వేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిలువ చేసే గోదాములు తన హాయంలో నిర్మించినప్పటికి రైతులకు ధాన్యం నిలువ చేసుకునేందుకు వినియోగంలోకి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముత్తయ్య, యాదగిరి, నాగయ్య, వెంకన్న, నర్సయ్య, శీలం ముత్తయ్య, అంజయ్య, పద్మారావు, తదితరులు పాల్గొన్నారు.

ట్రిబుల్ ఆర్‌పై మాట నిలుపుకోలేని ఎమ్మెల్యే శేఖర్

భువనగిరి ప్రభాతవార్త:

ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి ట్రిబుల్‌ఆర్‌లో రైతులు భూములు కోల్పోతున్న కూడా ఇంతవరకు పట్టించుకోవడం లేదని బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి విమర్శించారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అలైన్ మెంట్ మార్చమని కలెక్టర్‌కి ఇచ్చిన వెంటనే ముఖ్యమంత్రి వద్దకు ఎందుకు వెళ్లట్లేదో ఇప్పటివరకు శేఖర్‌రెడ్డి స్పందన లేదని ప్రశ్నించారు. రంగా రెడ్డి జిల్లాలో ఉన్న లక్ష 32 ఎకరాలకు 111 జీవోని ఎందుకు రద్దు చేశారు. అంటే రైతులు గ్రామపంచాయతీలలో తీర్మాణం చేసినందుకు రద్దు చేశారు. కానీ ఇక్కడ రైతులు కోరుతుంటే ఎందుకు అలైన్ మెంట్ రద్దు చేస్తాలేరని, దానిపై స్పందించి ముఖ్యమంత్రిని కలవండి .. లేకపోతే ప్రజలు ఇక్కడ మిమ్మల్ని పక్క ఓడిస్తారని అన్నారు. ఇప్పటికి మీరు రాకపోతే ప్రజలు, రైతులు అడుగడుగునా మిమ్మల్ని అడ్డుకుంటారని, తర్వాత మేము ఏం చేయాలో అది చేస్తాం అని సవాల్ విసురుతున్న, స్వలాభాల కోసం పని చేయడం వదులుకొని ప్రజల కోసం పని చేయాలని, నారాయణ రెడ్డి హితవు పలికారు. రియల్ ఎస్టేట్

చేయకుండా ప్రజాసేవ చేసి ప్రజలలో ఉండు లేకపోతే పూర్తిగా రియల్‌ఎస్టేట్ చేసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు రత్నాపురం శ్రీశైలం, ఓబీసీ టౌన్ అధ్యక్షులు తుమ్మల నగేష్, ఓబీసీ టౌన్ అధికార ప్రతినిధి కామునీ వీరన్న, బీజేవైఎం నాయకులు రామ్, బీజేపీ నాయకులు ఎదుగని సంతోష్, రైతులు అవిపెట్టి పాండు, మల్లేష్, వైకుంఠం, కుమార్, వీరయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన బీసీ నేత జూకంటి ప్రవీణ్‌కుమార్

రాజాపేట ప్రభాతవార్త:

యాసంగిలో రైతులు పండించిన పంట కొనుగోలు కేంద్రాలకు తరలించి నెల రోజులు గడిచినా పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిదిలోని పారుపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యంలో నాణ్యత లోపించిందని సంబంధిత అధికారులు కుంటి సాకులు చెబుతూ రైతుల జీవితాలతో చెలగటమాడుతుందన్నారు. లారీలు లేవని సాకుతో ధాన్యాన్ని రోజుల రతబడి కొనుగోలు కేంద్రాల్లో ఉంచడం పట్ల ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. ప్రభుత్వం పెట్టే అసమర్థ ఆంక్షల వల్ల రైతులు దళారీలకు ధాన్యం అమ్ముకునే పరిస్థితిని తీసుకువస్తుందని ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. అనంతరం జిల్లా సహకార శాఖ అధికారితో,

ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్‌తో మాట్లాడి లారీఉల పంపించేలా చర్యలు తీసుకోవాలని ఫోన్ ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు రావుల ఉపేందర్, కాలే విజయ్‌కుమార్, చీర మల్లేశం, గౌర యాదయ్య, చాడ మహేందర్‌రెడ్డి, జూకంటి శ్రీనివాస్, పుప్పాల యాదయ్య, జుకంటి రవి, గౌర శ్రీశైలం, జూకంటి చిన్న వీరేయ్య తదితరులు పాల్గొన్నారు.

కడవేరు సరోజకు చెక్ పవర్

వలిగొండ ప్రభాతవార్త:

మండల పరిధిలోని వెల్వర్తి గ్రామపంచాయతీ సర్పంచ్ పసల అన్నామేరీని ఈనెల 23వ తేదీన జిల్లా కలెక్టర్ పమేలాసత్పతి విధుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా శుక్రవారం వెలువర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సమావారం నిర్వహించి జాయింట్ చెక్ పవర్ కోసం ఎన్నిక నిర్వహించగా 9వ వార్డు సభ్యురాలు కడవేరు సరోజను మెజార్టీ సభ్యులు ఎన్నుకోవడంతో కడవేరు సరోజకు జాయింట్ చెక్ పవర్‌ను కల్పిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. గ్రామపంచాయతీ కార్యదర్శి వీసం నరేందర్ మాట్లాడుతూ.. సర్పంచ్‌ను విధుల నుండి తొలగించడంతో జాయింట్ చెక్ పవర్ కోసం సమావేశం నిర్వహించగా కడవేరు సరోజను మెజార్టీ వార్డు సభ్యులు బలపరచడంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కడవేరు సరోజ మాట్లాడుతూ.. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా గ్రామ అభివృద్ధి పనుల కోసం మాత్రమే నిధులు వినియోగపడే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ నాగారం మహేందర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని, కంటి సమస్యలు ఉన్నవారు కంటి పరీక్షలు నిర్వహించుకొని, అద్దాలను, మందులను ఉచితంగా పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, ఉపసర్పంచ్ తిరుపతిరెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు సుధీర్ రెడ్డి, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్లు మంగ, భాగ్యలక్ష్మి, వనజ, సంతోష్, స్వరూప, పిహెచ్‌సి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చల్లూరులో బిజెపి ర్రాష్ట్ర నాయకులు పడా శ్రీనివాస్ సాయం

రాజాపేట ప్రభాతవార్త:

మండలంలోని చల్లూరు గ్రామంలో ఇటీవల మరణించిన పోతరాజు బాలయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి శుక్రవారం పడాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బుల్లెట్ మాధురి, ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్ నేతృత్వంలో 50 కేజీలో బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ పెంట నాగరాజు, బూతు అధ్యక్షులు చాప మల్లేశం, ఉప్పల కిరణ్, పెంట రామకృష్ణ, మహేశ్వరం గణేష్, పెంట దశరధ, పెంట శ్రీహరి, పెంట లక్ష్మినారాయణ, గుంటి నరేష్, చిక్కుడు కరుణాకర్, పెంట శ్రీనివాస్, మండల ప్రచారక్ సామల వినోద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పడాల శ్రీనివాస్‌కు గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ప్రత్యేంగా కృతజ్ఞతలు తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలను పంపించాలని తహసిల్దార్‌కు వినతి

రాజాపేట ప్రభాతవార్త:

యాసంగిలో రైతులు పండించిన ధాన్యం సౌకర్యాలు లేమిటో కొనుగోలు కేంద్రాల్లోనే రోజుల తరబడి ఉండవలసి వస్తుందని దీని ఫలితంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతుల సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం, సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో తహసిల్దార్ రవికుమార్‌ను కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్‌కుమార్, సిపిఐ(ఎం) జిల్లా నాయకులు మంగ నరసింహుల, బబ్బూరి

పోశెట్టి, ఉస్మాన్ షరీఫ్, సీనియర్ జర్నలిస్టు చీర మహిపాల్, ఉద్యోగుల సంఘం నాయకుడు రావుల శ్రీను, యువజన సంఘం నాయకులు రంగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రుల పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

వేములపల్లి, మే 26 ప్రభాతవార్త

వేములపల్లి మండల కేంద్రంలో మంత్రుల పర్యటనను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులను శుక్రవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈసందర్భంగా డిసిసి ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించకుండా ప్రతిపక్షాల గొంతు నొక్కడంలో భాగంగానే ప్రభుత్వం ముందస్తుగా కాంగ్రెస్ పార్టీ నాయకుల అరెస్టులకు పాల్పడిందని ఆరోపించారు. అరెస్టయిన కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎస్ఐ శ్రీను, ఎఎస్ఐ నర్సింహారావు, దామరచర్ల మండలం వాడపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు ముందస్తు అరెస్టు చేసిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, కార్యదర్శి పేరెల్లి నగేష్,ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పుట్టల శ్రీను, మాజీ ఎంపిటిసి గంజి శ్రీను, విద్యార్థి సంఘం నాయకులు బొంగర్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఏడిఏ పద్మావతి ఆకస్మిక సందర్శన

-విత్తన షాపుల తనిఖీలు

రాజాపేట ప్రభాతవార్త:

మండలాన్ని యాదగిరిగుట్ట వ్యవసాయ విస్తరణ అధికారిని పద్మావతి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేశారు. రాజాపేటలోల విత్తనాల షాపులను తనిఖీ చేసి రిజిస్టర్లు బిల్‌బుక్‌లను పరిశీలించి యజమానులకు తగు సూచనలు అందజేశారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రేణిగుంటలో ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నీ పరిశీలించారు. బుడిగే కృష్ణయ్య రైతు వేసిన జీలుగు పంటను పరిశీలించారు. వేసవి మునుముల పంటను పరీక్షించి రైతులతో మాట్లాడారు. రేణిగుంట సర్పంచ్ బూరుగు భాగ్యమ్మ నర్సి రెడ్డి, ఏవో మాధవి, ఏఈఓ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నంది పురస్కారం అందుకున్న చికటిమళ్ళ రాములు

భువనగిరి ప్రభాతవార్త:

భువనగిరి పట్టణానికి చెందిన హిందూ ధర్మ పరిరక్షణ సేవా సారధి చికటిమళ్ల రాములు తినయన సంస్కృతి కళా వారు అందించే నంది పురస్కారాన్ని శుక్రవారం త్యాగరాయ గానసభలో అందుకున్నారు. ఈ సందర్భంగా నంది పురస్కారాన్ని అందుకున్న చికటిమళ్ల రాములుని పట్టణంలోని హిందూ ధర్మ పరిరక్షణ సేవా సమితి సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు, మిత్రుల, శ్రేయోభిలాషులు అభినందించారు.

రాజాపేటలో అందుబాటులో సబ్సిడిపై విత్తనాలు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట కో ఆపరేటివ్ బ్యాంకులో సబ్సిడీపై జీలుగ విత్తనాలు, జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నవని, కావాల్సిన రైతుల పాస్ బుక్కు, ఆధార్ కార్డు జిరాక్స్ వెంట తీసుకొని రావాలని, జీలుగు 30 కేజీలు రూ.843, జనుము 40 కేజీలు రూ.1225 సిద్ధంగా ఉన్నాయని రాజాపేట వ్యవసాయ అధికారి మాధవి తెలిపారు.

290 రోజులకు చేరుకున్న రఘునాధపుర దీక్ష

రాజాపేట ప్రభాతవార్త:

మండలంలోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంత గ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం 290వ రోజు చుట్టు ఉన్న గ్రామప్రజాల సమక్షంలో మహిళలు, యువకులు, పెద్దలు చల్లురిచిన్న పోచయ్య, కలకుంట్ల మైసయ్య, కలకుట్ల కొమురయ్య, కొమ్మగాని శాంతయ్య, కటకం నగేష్, కటకం శివ బల్లనరహిర, కటకం ప్రశాంత్, కటకం గణేష్, ఎలిగేటి మధు, గణపురం నర్సింహులు, లెల్లెపాటి పాపిరెడ్డి, బల్లబలరాజు, ఎండి.హుసేన్, లెల్లపాటి నర్సి రెడ్డి, తటిప్రబాకర్, పాము సత్తయ్య ఆడెపు శ్రీశైలం, కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలలో మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల అఖిలపక్షన నాయకులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయం ప్రారంభం

వేములపల్లి, మే 26 ప్రభాతవార్త

గ్రామీణాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందని పేద ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య,ఆరోగ్య,ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలిపారు. శుక్రవారం మంత్రి హరీష్‌రావు, విద్యుత్‌మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి వేములపల్లి మండల కేంద్రంలో రూ.25లక్షల వ్యయంతో నిర్మించిన వేములపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయ భవనాన్ని స్థానిక ఎంఎల్ఎ నల్లమోతు భాస్కర్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యాదవ్, నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్, ఎంఎల్సి ఎంసి కోటిరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ బండా నరేందర్ జెడ్డి, ఎస్పి అపూర్వరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్భూగుప్త, ఆర్‌డిఓ చెన్నయ్య, ఎంపిపి పుట్టల సునీతకృపయ్య, జడ్‌పిటిసి ఇరుగు మంగమ్మ వెంక టయ్య, వైస్ ఎంపిపి పా దూరి గోవర్ధని శశిధర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పంచాయితీరాజ్ డిఈ వెంకటేశ్వరరావు, తహశీల్దార్ వెంకటేశం, ఎంపిడిఓ అజ్మీరా దేవిక పంచాయితీరాజ్ ఏఈ చిల్లంచర్ల ఆదినారాయణ, ఎంపిఓ సంగీత, గ్రామపంచాయితీ కార్యదర్శి గజగంటి శ్రావణ్, ఉపసర్పంచ్ అమిరెడ్డి పద్మ శేఖర్‌రెడ్డి, వార్డు సభ్యులు ఉగ్గే మునీశ్వరరావులతో పాటు మండలంలోని ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

సర్వీసురోడ్డు, బ్రిడ్జి నిర్మాణం చేయాలి

మంత్రికి బిజెపి నాయకుల వినతి

వేములపల్లి, మే 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలో నార్కెట్‌పల్లి-అద్దంకి జాతీయ రహదారికి ఇరువైపుల సర్వీసు రోడ్డు, నాగార్జున సాగర్ ఎడమ కాల్వపై ఎన్ఎస్పి క్యాంపు సమీపంలో బ్రిడ్జి, కాలువ పక్క కల్వర్టు వద్ద బ్రిడ్జి నిర్మాణం చేయాలని భారతీయ జనతాపార్టీ వేములపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర విద్యుత్‌శాఖామంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు చిర సాంబమూర్తి, ప్రధాన కార్యదర్శి పుట్టల సందీప్ మాట్లాడుతూ మండల కేంద్రంలో సర్వీసురోడ్డు లేకపోవడంతో రోడ్డు ప్రమాదంలో అనేకమంది మృతిచెందడం జరిగిందన్నారు. ఉమ్మడి వేములపల్లి మండలంలోని తిమ్మారెడ్డిగూడెం ఇస్కబాయిగూడెం, తోపుచర్ల, సీత్యాతండా, బొమ్మకల్లు తదితర గ్రామాలకు వెళ్లే ప్రజలు నాగార్జునసాగర్ ఎడమ కాల్వపై బ్రిడ్జిలేక ఇబ్బంది పడుతూ ప్రమాదాల బారిన పడుతున్నారని అదేవిధంగా కాల్వ పక్కన కల్వర్టు సమీపంలో రైతుల ప్రయోజనం కోసం బ్రిడ్జి నిర్మించాలని మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. స్థానిక ఎంఎల్ఎ నల్లమోతు భాస్కర్‌రావుతో చర్చించి సమస్య పరిష్కారం కోసం కృషిచేస్తానని మంత్రి హామీ ఇచ్చారని వారు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు జవ్వాజి సత్యనారాయణ రవి తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శులతో తహసిల్దార్ పొదిల రవికుమార్ సమావేశం

రాజాపేట ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశానుసారం గ్రామపంచాయతీ లేఔట్లలో 10% భూమికి సంబంధించి డాక్యుమెంట్లు వాటికి సంబంధించిన టైటిల్లను తహసిల్దార్ పొదిల రవికుమార్ పరిశీలించారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. సంబంధిత రికార్డులను పరిశీలించారు. టైటిల్ నిర్ధారణ గురించి సమావేశము నిర్వహించారు. తహసిల్దార్ పొదిల రవికుమార్, ఎంపీఓ దినకర్‌బాబు, గ్రామపంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శం

బస్తీదావఖాన, రూ.5,6కోట్లతో నిర్మిస్తున్న 28 ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవనాలు తదితర అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక ఎన్ఎస్పి క్యాంపు గ్రౌండ్‌లో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అధ్యక్షతన నిర్వహించిన పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ కేసీఆర్ పాలనను దేశమే గర్విస్తుందని, అందులో భాగంగానే తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను నఖలు కొట్టి కేంద్ర ప్రభుత్వం పేర్లు మార్చి దేశమంతా అమలు చేస్తుందన్నారు. పదేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరువేల ఉద్యోగాలు ఇస్తే..9ఏళ్లకాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 1,3500 ఉద్యోగాలు ఇచ్చిందని, నిరుద్యోగం తెలగాణలో లేదని, కాంగ్రెస్ పార్టీలో పదవుల నిరుద్యోగం ఉందన్నారు. ప్రత్యేక ప్రణాళికతో మనం చేస్తున్న అభివృద్ధిని, పథకాలు అమలు చూసి పంచాయతీరాజ్ విభాగంలో కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో పలు అవార్డులు ఇచ్చిందని, ఢిల్లీలో అవార్డు ఇచ్చి గల్లీలో తిడుతుందని, వారికి అభివృద్ధి అనే ఆయుధంతో సమాధానం చెబుతామన్నారు. తెలంగాణ దశాబ్ది ఉతన్స వాలను పండుగ వాతావరణంలో సాధించిన విజయాలను 21 రోజుల పాటు వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజలకు తెలియజేస్తూ ఘనంగా నిర్వహించుకుందామన్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రతి కార్యకర్త ఇంటింటి ప్రచారం నిర్వహించి, నియోజకవర్గంలో సుమారు 80వేల మంది ఈ పథకాల వల్ల లబ్ధిపొందారని, కాంగ్రెస్, బిజెపి శ్రేణుల విష ప్రచారాలపై విజ్ఞతతో సమాధానం చెప్పాలన్నారు. ప్రాంతీయ అసుపత్రికి బ్లడ్‌బ్యాంక్‌ను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయరంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేకమైన కార్యచరణతో పనిచేస్తుందని, అందులో భాగంగానే 24గంటలు నిరంతర ఉచిత, నాణ్యమైన విద్యుత్, చిన్ననీటి వనరుల అభివృద్ధితో పాటు యాదాద్రిపవర్ ప్లాంట్ నిర్మాణం తదితర చారిత్రాత్మక పథకాలతో జిల్లానే బిఆర్ఎస్ ఖిల్లాగా మార్చిందన్నారు. అంతకు ముందు గులాభీమయంగా మారిన పట్టణంలో పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి, కోలాటాలు, డప్పువాయిద్యాలు, మేళతాళాలతో మంత్రులకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, నోముల భగత్‌కుమార్, శానంపూడి సైదిరెడ్డి, చిరుమర్తి లింగయ్య, ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి, రాష్ట్ర అగ్రోస్ అభివృద్ధి సంస్థ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా ఎస్పి అపూర్వరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా,వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ రమేష్‌కుమార్, జిల్లా వైద్య సేవలసంస్థ సమన్వయకర్త డాక్టరన మాతృ, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, రైతుబంధు జిల్లా సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, అర్డీఓ చెన్నయ్య, డిఎస్పి వెంకటగిరి, వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ రమేష్‌కుమార్, జిల్లా ఉప వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కేసా రవి, మిర్యాలగూడ ఎంపిపి నూకల

సరళహన్మంతరెడ్డి, అసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సమరధ్, వైద్యులు రంగయ్య, శ్రీనివాస్‌నాయక్, కె.అరవింద్, మున్సిపల్ కమిషనర్ రవీందర్‌సాగర్, మాజీ మున్సిపల్‌చైర్‌పర్సన్ తిరునగరు నాగలక్ష్మి, కౌన్సిలర్లు ఉదయ్‌భాస్కర్‌గౌడ్, వంగాల నిరంజన్‌రెడ్డి, మలగం రమేష్, ఇలియాస్, జావిద్, కుర్రా చైతన్య, సాధినేని స్రవంతి, సలీం, చీదెళ్ల సత్యవేణిశ్రీనివాస్(అయిల్), అమృతం దుర్గసత్యం, ఎన్‌బిఆర్‌ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, టిఆర్ఎస్‌వి రాష్ట్రప్రధానకార్యదర్శి షోయబ్, నాయకులు నాగార్జునాచారి, వీరకోటిరెడ్డి, యూసుఫ్, వింజం శ్రీధర్, కోటేశ్వర్‌రావు, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, కుందూటి లక్ష్మినారాయణ, మట్టపల్లి సైదులుయాదవ్, జడ్‌పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీకి జిల్లా అధికార యంత్రాంగం సమాయత్తం

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత గొర్రెల పంపిణీ అతి త్వరలో జూన్ నెలలో ప్రారంభించనున్నందున గొర్రెల ప్రొక్యూర్‌మెంట్‌కు నియమించిన జిల్లా అధికారులకు టెక్నికల్ అంశాలపై పశు సంవర్ధక శాఖ జెడి యాదగిరి శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మొబైల్ యాప్‌లో కొనుగోలు వివరాలు నమోదు చేయుటకై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మొదటి విడత జిల్లాలో 28234 మంది లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీ చేశారు. రెండవ విడత గొర్రెల పంపిణీకి 37078 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. లబ్ధిదారుల వాటా కింద వారి వర్చువల్ అకౌంట్ ద్వారా లబ్ధిదారుడు చెల్లించవలసిన రూ. 43,750లు జిల్లా కలెక్టర్ అకౌంట్‌కు చెల్లింపు చేయగానే ఈ టాబ్‌లో లబ్ధిదారుడుకి గొర్రెల పంపిణీ మంజూరు చేయనున్నారు. ఇప్పటికే 6600 మంది లబ్ధిదారులు రూ. 43,750లు తమ వాటా కింద చెల్లించారు. గొర్రెల పంపిణీ సేకరణకు నియమించిన జిల్లా అధికారులకు జిల్లాకు కేటాయించిన అనంతపూర్, కడప జిల్లాల నుండి లబ్ధిదారులతో వెళ్ళి కొనుగోలు చేస్తారు. కొనుగోలు చేసేటప్పుడు మొబైల్ యాప్‌లో కొనుగోలు వివరాలు ఏవిధంగా నమోదు చేయాలి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జెడి జిల్లా అధికారులకు, సహాయకులకు వివరించారు.

రాష్ట్ర స్థాయిలో విద్యార్థులకు ర్యాంకులు

కొండమల్లేపల్లి, మే 26 ప్రభాతవార్త : టిఎస్ పాలిసెట్ ఫలితాల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభచాటారని ప్రధానోపాధ్యాయులు మంధ సత్యనారాయణ వెల్లడించారు. శుక్రవారం ప్రభుత్వం ప్రకటించిన పాలిటెక్నిక్ ఫలితాల్లో మండల కే ంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు గిరి ప్రణతి 106 మార్కులతో 317వ ర్యాంకు, రావుల అనిల్ 104 మార్కులతో 420వ ర్యాంకు, మునగాల శృతి 81 మార్కులతో 4591 ర్యాంకు, బొడ్డులపల్లి తరుణ్ 75మార్కులతో 7159 రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు జూమ్ ఆన్‌లైన్ ద్వారా శిక్షణ ఇచ్చిన విద్యార్థుల రాష్ట్ర స్థాయిలో ర్యాంకులకు కృషి గణిత ఉపాధ్యాయుడు శ్రీపతిరావు, విద్యార్థులకు అభినందించారు. దీంతోపాటు సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని మంటిపల్లి ఇంద్రజ 90మార్కులతో 2182 రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపల్ విజయలక్ష్మి తెలిపారు.

బాలకార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవు : జిల్లా ఎస్పి కె.అపూర్వరావు

ఇటుక తయారీ పరిశ్రమలో పని చేస్తున్న 20మంది బాలబాలికలను గుర్తించిన ఏహెచ్‌టియు పోలీస్ బృందం

బాలల స్వేచ్ఛ, వికాసానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు యాంటి హ్యూమన్ ట్రాపికింగ్ యూనిట్ పోలీస్ (ఏహెచ్‌టియు) బృందం, ఐజెయం ఎన్‌జీవోస్ లేబర్ చైల్డ్ కేర్, డిసిపియు రెవిన్యూ అధికారుల సమన్వయంతో నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీరాంపురం హెచ్/ఓ అన్నెపర్తి గ్రామంలో మైనర్ పిల్లలతో వెట్టి చాకిరి చేయిస్తున్న బ్రిక్స్ కంపెనీ యజమాని చిల్ల నర్సింహ్మకు సంబంధించిన ఎస్‌విబి ఇటుకలు తయారీ కంపెనీలో పని చేస్తున్న 20 మంది బాలబాలికలను గుర్తించి నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా యస్.పి మాట్లాడుతూ ఎవరైనా బాలల యొక్క స్వేచ్ఛకు, వికాసానికి భంగం కలిగించిన, వెట్టిచాకిరి చేయించినా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పి హెచ్చరించారు. పరిశ్రమల బ్రిక్స్ తయారీ హోటల్స్, లాడ్జ్, దుకాణాలు ఇలా ఎక్కడైనా బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే సంబంధిత యాజమాన్యాలపై కేసులు నమోదు తప్పదు అని హెచ్చరించారు. ఎవరైనా బాల బాలికలను పనిలో పెట్టుకున్న చిన్న పిల్లలతో వెట్టి చాకిరి చేయించుకున్న చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, ఉమెన్ హెల్ప్ లైన్ 181 చైల్డ్‌కేర్ వారికి సమాచారం ఇవ్వాలి అని ఎస్పి కోరారు. ఈ బాల కార్మికులను గుర్తించిన వారిలో ఏహెచ్‌టియు టీమ్ ఇంచార్జి యస్.ఐ జె.గోపాల్‌రావు, హెచ్‌సి నర్సింహ, పిసిలు నజీర్, సాయి, సందీప్, లింగయ్య, అసిస్టెంట్ లేబర్ ఆపీసర్ రాజు, ఆర్ఐ రెవిన్యూ, చైల్డ్ కేర్, చైల్డ్ లైన్, సిడబ్ల్యూసి బృందం మరియు తదితరులు పాల్గొన్నారు.